తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 304 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 17 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




# భారీ బందోబస్తు

మేడారం జాతర బందోబస్తులో
14,000 మంది పోలీసులు

జాతరలో మొదటిసారిగా కొత్త సాంకేతికతను
ఉపయోగించునున్న పోలీసులు

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. అందుకనుగుణంగానే ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంటుంది.

2 లో..

## కులగణన తీర్మానాన్ని ఆమోదించిన
# తెలంగాణ అసెంబ్లీ

### అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం : మంత్రి పొన్నం
### కులగణనపై బిల్లులు తీసుకురావాలి : కేటీఆర్

కులగణన తీర్మానాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కులగణన తీర్మానాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. కులగణనపై రాజకీయాలు చేయొద్దని ఆయన అసెంబ్లీలో తెలిపారు.

వివరాలు 2 లో







## దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి
### ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయని, విధివిధానాలు రూపొందించిన

మిగతా 2 లో

## రాంజీ గోండు ట్రైబల్ మ్యూజియంకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన

### కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



2 లో..

## మహిళా క్రికెటర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కోచ్ పై హెచ్‌సీఏ ఆగ్రహం

### కోచ్ పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలని హెచ్‌సీఏ ఆదేశాలు




2 లో..

## టీఎస్‌ఎస్పీ కానిస్టేబుల్లుగా ఎంపికైన వారిపై ప్రభుత్వ వివక్షను ఖండిస్తున్నాం

### డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్
### కానిస్టేబుళ్ళందరికీ ఏకకాలంలో శిక్షణ ఇవ్వాలని డిమాండ్



2 లో..



## రైతు నేతల, కేంద్ర ప్రభుత్వం మధ్య ముగిసిన మూడో దఫా చర్చలు

### రైతులతో సానుకూల వాతావరణంలో చర్చ జరిగాయి : కేంద్ర మంత్రి అర్జున్ ముండా

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): శుక్రవారం తెల్లవారుజామున కేంద్ర ప్రభుత్వం, రైతు నేతల మధ్య మూడో దఫా చర్చలు ముగిశాయి. దాదాపు ఐదు గంటల పాటు చర్చలు జరిగినట్లు సమాచారం. రైతులతో సానుకూల వాతావరణంలో చర్చ జరిగిందని కేంద్ర మంత్రి అర్జున్ ముండా అన్నారు. తదుపరి సమావేశం ఫిబ్రవరి 18వ తేదీ

మిగతా 2 లో

## జీఎస్ఎల్‌వీ ఎఫ్-14 రాకెట్‌ను ప్రయోగించనున్న ఇస్రో

తీన్మార్ వెబ్ డెస్క్, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) షార్ కేంద్రంలోని రెండో ప్రయోగ వేదిక నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్‌వీ ఎఫ్-14 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. మధ్యాహ్నం ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం 2.05 గంటలకు కౌంట్ డౌన్ మొదలైంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం శుక్రవారం సాయంత్రం 5.35 గంటలకు శ్రీహరికోటలోని రెండో

మిగతా 2 లో






2 లో..

## మేడారం భక్తుల ఇబ్బందులు తెల్పుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

టోల్ ఫ్రీ 1800-425-0620 ను సంప్రదించవచ్చునని వెల్లడి




2 లో..

## ఫిబ్రవరి 25న ఆకాశవాణిలో ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్

# భారీ బందోబస్తు..



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. అందుకనుగుణంగానే ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంటుంది. ఈ ఏడాది నేర రహితంగా నిర్వహించాలని భావిస్తున్నట్లు ములుగు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ శబరీష్ మీడియాకు తెలిపారు. 20 సెక్టార్లలో నాలుగు కిలోమీటర్ల మేర జాతర నిర్వహించనున్నట్లు, ట్రాఫిక్ సజావుగా ఉండేలా ప్రత్యేక ట్రాఫిక్ వింగ్‌ని నియమించారు. జాతరలో మొదటిసారిగా పోలీసు సిబ్బంది ఎల్ అండ్ టి నుండి కొత్త సాంకేతికతను ఉపయోగించుకుంటారు. ఇది సమస్యల గురించి మేడారంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను హెచ్చరిస్తుంది. అధికారులు స్పందించడానికి, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు వీలు కల్పిస్తుంది. అంతేకాదు, 500 సీసీటీవీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ మీడియాతో విషయాలు వెల్లడిస్తూ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) నుండి 500 మందికి పైగా పోలీసులకు వివిధ విధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ అధికారులు బృందాలుగా ఏర్పడి నేరాల హాట్‌స్పాట్‌లను గుర్తిస్తారు. సురక్షితమైన ఊరేగింపును నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారు. రద్దీని కంట్రోల్ చేయడానికి, భక్తుల కదలికలను గమనించడానికి ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. దేవతల రాక సందర్భంగా ఎలాంటి తొక్కిసలాట జరగకుండా క్యూ లైన్‌లను ఏర్పాటు చేశారు. ములుగులోని గట్టమ్మ దేవాలయం-మేడారం మధ్య 12 ట్రాఫిక్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 21 నుండి 24 వరకు, వివిపిలు, వివివిపిలు ప్రార్థనలు చేయడానికి సందర్శిస్తారు. ఇద్దరు డీఐజీలు, 20 మంది ఎస్పీలు, 40 నుంచి 50 మంది ఏఎస్పీలు, 150 మంది డీఎస్పీలు, 400 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు (సీఐలు), 900 మంది స్పెషల్ ఇన్‌స్పెక్టర్లు, 1,000 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు (ఎస్ఐలు) సహా 14,000 మంది పోలీసులు రాత్రింబవళ్లూ పని చేస్తున్నారని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర నిర్వహణ కోసం నూతనంగా నియామకమైన కమిటీ చైర్మన్ తో సహా 14 మంది సభ్యులు సమ్మక్క సారక్క దేవతల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు. మంత్రి సీతక్క సమక్షంలో వారంతా బాధ్యతలు స్వీకరించి ప్రమాణం చేశారు. జాతర నిర్వహణలో మా వంతు పాత్ర పోషిస్తామని ప్రమాణం చేశారు. ఉత్సవ కమిటీలో గిరిజన - గిరిజనేతరులకు అవకాశం కల్పించిన మంత్రి సీతక్క. పార్టీలకతీతంగా జాతర సక్సెస్ లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఉత్సవ కమిటీ నియామకాన్ని రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

## రాంజీ గోండు ట్రైబల్ మ్యూజియంకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన



హైదరాబాద్, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో రాంజీ గోండు ట్రైబల్ మ్యూజియంకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా రామ్‌జీ గోండు పోరాడారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లో రామ్ జీ గోండు పేరుతో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా పది ట్రైబల్ మ్యూజియంలు ఏర్పాటు చేస్తున్నామని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మ్యూజియంకు పనులు జరుగుతున్నాయన్నారు. ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం వల్ల తెలంగాణలో మ్యూజియం ఏర్పాటు ఆలస్యమైందని విమర్శించారు. కేసీఆర్‌కు ఎన్ని లేఖలు రాసినా స్పందన లేదన్నారు. ఇవాళ ట్రైబల్ మ్యూజియంకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ములుగులో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం గిరిజన విశ్వవిద్యాలయంకు భూమి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం వల్ల విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగు పడుతాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. 900కోట్లు మొదటి ఫేజ్‌లో గిరిజన యూనివర్శిటీకీ కేటాయించామన్నారు. రూ.420కోట్లతో 17ఏకలవ్య పాఠశాలలను తెలంగాణలో ప్రారంభించామని తెలిపారు. మేడారం జాతరకు 3 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. గిరిజనులకు భూముల హక్కులను కూడా కల్పిస్తున్నామన్నారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు.

## మహిళా క్రికెటర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కోచ్ పై హెచ్‌సీఏ ఆగ్రహం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మహిళా క్రికెటర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కోచ్ జై సింహాపై హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆగ్రహం వ్యక్తం చేసింది. కోచ్ పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలని హెచ్‌సీఏ ఆదేశించింది. జై సింహాను సస్పెండ్ చేస్తూ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు ఆదేశాలు జారీ చేశారు. మహిళా క్రికెటర్ల రక్షణకు భంగం కలిగితే ఉపేక్షించేది లేదని, క్రిమినల్ కేసులు పెడతాం అని తెలిపారు. గత కొంతకాలంగా మహిళా క్రికెట్ కోచ్ జై సింహాపై ఫిర్యాదులు వస్తున్నాయి. జై సింహాను సస్పెండ్ చేస్తున్నాం. మహిళలపై వేధింపులకు పాల్పడితే జీవిత కాలం నిషేధం విధిస్తాం. జై సింహాపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాము. హెచ్‌సీఏకు సంబంధించిన కార్యక్రమాల్లో జై సింహా పాల్గొనకూడదు. ఇలాంటి చర్యలకు పాల్పడితే లైఫ్ టైం బ్యాన్ చేస్తాం. మహిళా క్రికెటర్లకు హెచ్‌సీఏ అండగా ఉంటుంది. పూర్తి స్థాయి విచారణ జరుపుతాం అని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు అన్నారు. కోచ్ జై సింహాపై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌కు మహిళా క్రికెటర్ల తల్లిదండ్రులు జనవరిలో లేఖ రాశారు. జై సింహాకు పలువురు అండగా ఉన్నారని లేఖలో పేర్కొన్నారు. జై సింహా తాగుడుకు బానిస అయ్యాడు. తమ ముందు మద్యం తాగొద్దని పలుమార్లు మహిళా ప్లేయర్స్ వారించినా వినలేదు. తనను ప్రశ్నిస్తే టీంలో నుండి తీసేస్తామని బెదిరింపులు గురిచేవాడు. బీసీసీఐకి కూడా మహిళా క్రికెట్ ప్లేయర్స్ పేరెంట్స్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన నెల రోజుల తరువాత హెచ్‌సీఏ స్పందించింది.విజయవాడలో మ్యాచ్ ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వస్తున్న సమయంలో కోచ్ జై సింహా మహిళా క్రికెటర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. బస్సులో వారి ముందే మద్యం సేవిస్తూ అడ్డు చెప్పినందుకు బూతులు తిట్టాడు. దాంతో మహిళా క్రికెటర్లు కోచ్ వ్యవహార శైలిపై హెచ్‌సీఏకు నాలుగు రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. జై సింహాతో పాటు సెలక్షన్ కమిటీ మెంబర్ పూర్ణిమ రావుపై కూడా కంప్లైంట్ చేశారు. ఈ విషయం తాజాగా వెలుగులోకి రావడంతో హెచ్‌సీఏ చర్యలకు ఉపక్రమించింది.

## ఫిబ్రవరి 25న ఆకాశవాణిలో ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి 25న ఆకాశవాణిలో మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ తన ఆలోచనలను దేశంతో పంచుకోనున్నారు. ప్రజలు MyGov పోర్టల్ మరియు టోల్-ఫ్రీ నంబర్ 1800 11 7800 ద్వారా మన్ కీ బాత్ ప్రోగ్రామ్ కోసం వారి ఆలోచనలు మరియు సూచనలను పంచుకోవచ్చు. వారు తమ సూచనలను ఫిబ్రవరి 23వ తేదీ వరకు పంచుకోవచ్చు. మన్ కీ బాత్ కార్యక్రమం ఆకాశవాణి మరియు దూరదర్శన్, AIR న్యూస్ వెబ్‌సైట్ మరియు Newsonair మొబైల్ యాప్ యొక్క మొత్తం నెట్‌వర్క్‌లో ప్రసారం చేయబడుతుంది. ఇది AIR న్యూస్, DD న్యూస్, PMO మరియు సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. హిందీ ప్రసారమైన వెంటనే ప్రాంతీయ భాషల్లో ఆకాశవాణి కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది.

## కులగణన తీర్మానాన్ని ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): కులగణనపై ఎవరికీ అనుమానం అవసరం లేదన్నారు. అఖిలపక్షాల సలహాలు, సూచనలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ఆనాటి సమగ్ర సర్వే వివరాలు ఎందుకు బయటపెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. పదేళ్ల బీసీల లెక్కలు తీస్తే బీఆర్ఎస్ బండారం బయట పెడతామన్నారు. సమగ్ర సర్వే వివరాలు బయటపెడ్తే తమకు ఖర్చు తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వం ఎంబీసీలకు వెయ్యి కోట్లు ప్రకటించి వెయ్యి రూపాయలు ఖర్చుపెట్టలేదని మంత్రి విమర్శించారు. బలహీన వర్గాల కోసమే తమ పోరాటమని ఆయన చెప్పారు. బీసీ మంత్రిత్వ శాఖ కోసమే తాము పోరాటం చేశామన్నారు. 2011 చట్టం చేయకుండానే ఓబీసీల కులగణన జరిగిందని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కులగణనపై కేటీఆర్ మాట్లాడుతూ కేంద్రంలో ఓబీసీ వెల్ఫేర్ మినిస్ట్రీ పెట్టమని కేసీఆర్ అడిగారు. తెలంగాణ అసెంబ్లీలో కులగణనపై పెట్టిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నాం, చట్టబద్ధత లేకుంటే కులగణన సఫలం కాదు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలని అందరికీ ఉంది. బీసీల డిక్లరేషన్‌లో ఉన్న అన్ని అంశాలను అమలు చేయాలి. దీనికి చట్టబద్ధత ఉంటేనే చెల్లుబాటు అవుతుంది. అప్పుడే కులగణన సఫలం అవుతుంది. శాసనసభను మరో 2 రోజులు పొడిగించాలి. కులగణనపై బిల్లులు తీసుకురావాలి. అని కేటీఆర్ సూచించారు.

## మేడారం భక్తుల ఇబ్బందులు తెల్పుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

తాడ్వాయి, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): శుక్రవారం మేడారం ఐటీడీఏ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేడారం జాతర కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం జాతరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం అని భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ (1800-425-0620) ను సంప్రదించవచ్చు అని ఈ టోల్ ఫ్రీ నంబర్ 19వ తేదీ నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. జాతరలో మొత్తం 382 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాం అని మూడు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ అందుబాటులో ఉంటాయని జాతరలో ఎనిమిది జోన్లుగా 42 సెక్టార్స్ గా విభజించి ప్రతి జోన్ లో నోడల్ అధికారి, జోనల్ అధికారి, సెక్టోరల్ అధికారి విధులలో ఉంటారని తెలిపారు.

## దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తాం

### మొదటి పేజీ తరువాయి

తర్వాతే పథకాన్ని ముందుకు తీసుకువెళతామని చెప్పారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు అసెంబ్లీలో భట్టి సమాధానమిస్తూ.. ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చినందున ఈ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించిందన్నారు. కేటాయింపులు చేసినా గత ప్రభుత్వం రూ.17 వేల కోట్ల నిధులు విడుదల చేయడంలో విఫలమైందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ గృహాలు, బడ్జెట్ కేటాయింపులపై భట్టి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేతల సూచనలను స్వాగతించిన డిప్యూటీ సీఎం, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని , ఈ క్రమంలోనే టీఎస్‌పీఎస్సీ ప్యానెల్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. కమిషన్‌కు అవసరమైన సిబ్బందిని నియమించిన తర్వాత నోటిఫికేషన్‌లు జారీ చేస్తామని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రూ.7,11,911 కోట్ల బడ్జెట్‌యేతర అప్పులు చేసిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలకు ఇచ్చిన సమాధానంలో, మొత్తం ఆరు హామీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. %ఖీ=దీవీ% పరిమితుల ప్రకారం రుణం తీసుకోవాలన్నారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చాలని చెప్పారు. రైతు భరోసాకు రూ.15,075 కోట్లు, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకానికి రూ.7,740 కోట్లు, గృహజ్యోతికి రూ.2,418 కోట్లు, మహాలక్ష్మి గ్యాస్‌కు రూ.723 కోట్లు సహా ఆరు హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.53,196 కోట్లు కేటాయించిందని భట్టి తెలిపారు.

## టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారిపై ప్రభుత్వ వివక్షను ఖండిస్తున్నాం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారిపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నానని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించారు. ఒకే పోలీస్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా సెలెక్ట్ అయిన సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్, టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్ళందరికీ ఏకకాలంలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. కేవలం సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్లకు శిక్షణ ఇస్తూ మిగిలిన 5,010 మంది టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లకు శిక్షణ ఇవ్వకపోవడం సరైనది కాదన్నారు.

## జీఎస్ఎల్వీ ఎఫ్-14 రాకెట్‌ను ప్రయోగించనున్న ఇస్రో



### మొదటి పేజీ తరువాయి

ప్రయోగ వేదిక నుంచి రాకెట్ ను నింగిలోకి పంపనున్నారు ఇస్రో శాస్త్రవేత్తలు. ఈ రాకెట్ ద్వారా 2 వేల 275 కిలోల బరువు కలిగిన %×చీూు-3ఱూ% అనే ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగిస్తుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఈ సమాచార ఉపగ్రహం ద్వారా భూమి ఉపతరితలం, పర్యావరణాన్ని పర్యవేక్షించడం, వాతావరణ ప్రొఫైల్ డేటాను అందించడం, డేటా సేకరణ, వ్యాప్తిని సులభతరం చేయడం, ఉపగ్రహ సహాయక శోధన, రెస్క్యూ సేవలను అందించడం ఈ మిషన్ ముఖ్యమైన లక్ష్యాలు. దీని అభివృద్ధిలో భారత్□కు చెందిన పలు కంపెనీలు ముఖ్య పాత్ర పోషించాయి. ఇది షార్ కేంద్రం నుంచి 92వ ప్రయోగం కాగా జీఎస్ఎల్వీ సిరీస్‌లో 16వ ప్రయోగం పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో క్రయోజనిక్ ఇంజిన్లు తయారు చేసుకుని చేస్తున్న 10వ ప్రయోగం కావడం విశేషం అని ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు.

## రైతు నేతల, కేంద్ర ప్రభుత్వం మధ్య ముగిసిన మూడో దఫా చర్చలు




### మొదటి పేజీ తరువాయి

ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరగనున్నట్లు వెల్లడించారు. శాంతియుతంగా పరిష్కారాన్ని కనుగొంటామని ముండా హామీ ఇచ్చారని ఆయన మీడియాకు తెలిపారు. మూడో రౌండ్ చర్చల్లో కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రులు ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో జగ్జీత్ సింగ్ దల్లేవాల్, సర్వన్ సింగ్ పంధేర్, జర్నైల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మాట్లాడుతూ, చర్చలు సహృద్భావ వాతావరణంలో జరిగాయని, ప్రతిష్టంభనను ముగించడానికి ఒక పరిష్కారాన్ని కనుగొంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మునుపటి రెండు రౌండ్ల సంభాషణలు ఫిబ్రవరి 8 మరియు 12 తేదీలలో అసంపూర్తిగా ఉన్నట్లు తెలిపారు.

## కానిస్టేబుల్ గా ఎంపికైన వారిని అభినందించిన 4వ బెటాలియన్ కమాండెంట్



మామునూర్, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): నాలుగో బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్లో దాదాపుగా 300 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వగా అందులో 30 మంది అభ్యర్థులు కానిస్టేబుల్ గా ఎంపిక అవ్వడం పట్ల కమాండెంట్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ గా ఎంపికైన వారిని కమాండెంట్ డి శివప్రసాద్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో కష్టపడితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని వీరు జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చిన ట్రైనింగ్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఇండియా కూటమిలో కుంపట్లు

విభిన్న రాజకీయ దృక్పథాలుకలిగిన పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఇండియా కూటమి ఎన్నిక లకు ఇంకా చాలా ముందే కకావికలమైంది. ఆ కూటమి ఏర్పడి ఇంకా ఆరునెలలైనా కాలేదు. రెండు ప్రధాన పార్టీ లు ఇప్పటికే కూటమికి దూరమయ్యాయి. జనతాదళ్ (యు) నాయకుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఏకంగా కూటమికి గుడ్బై చెప్పి బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఏ కూటమిలో చేరారు. ఇండియా కూటమికి ఆదిలోనే హంస పాదులా చండీగఢ్ మేయర్ ఎన్నికలో ఎదురుదెబ్బ తగిలింది.ఇప్పుడు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు కొనసా గుతుందని అంటూనే 16 సీట్లకు తమ పార్టీ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటుపై చర్చ లు జరుగుతున్నాయని ప్రకటిస్తూనే ఈ 16 స్థానాలకు అభ్యర్థుల పేర్లను అఖిలేష్ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ ఆక్షేపణ తెలిపింది. కాంగ్రెస్‌కి 11 స్థానాలను ఆయన ఇవ్వ జూపడాన్ని ఆ పార్టీ తోసిపుచ్చింది. మరో వంక పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఇండియా కూటమిలో కొనసాగుతూనే కాంగ్రెస్‌కి రెండ్ను లోక్‌సభ సీట్లకు మించి ఇచ్చే ప్రసక్తి లేదని స్పష్టం చేస్తోంది.గత లోక్‌సభ ఎన్నికల్లో పశ్చి మ బెంగాల్‌లో కాంగ్రెస్ రెండు సీట్లను మాత్రమే గెల్చుకున్న సంగతి తెలిసిందే.అలాగే, కాంగ్రె స్ నాయకుడు రాహుల్ గాంధీ జరుపుతున్న భారత్ జోడో న్యాయయాత్రలో తమ పార్టీ కార్యకర్తలు పాల్గొన బోరని మమత ఇంతకుముందు ప్రకటించారు. అదే విధంగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షమైన ఆమ్ ఆద్మీపార్టీ (ఆప్) కూడా రాహుల్ యాత్రలో తమకార్య కర్తలు పాల్గొనబోరని ప్రకటించింది. గత ఏడాది చివర లో జరిగిన మధ్యప్రదేశ్ అసెంబ్లి%ఎ% ఎన్నికల్లో సమాజ్ వాదీ పార్టీ తన అభ్యర్థులను నిలబెట్టినప్పుడు కాంగ్రెస్ మద్దతు ఇవ్వలేదు.దాంతో ఆగ్రహించిన సమాజ్ వాదీ పార్టీ ఇప్పుడు బదులు తీర్చుకుంటోంది. అప్పట్లో అఖిలేష్- వకిలేష్ ఎవరో తనకు తెలియదంటూ మధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు కమలనాథ్ చేసిన వ్యాఖ్యకు అఖిలేష్ నొచ్చుకున్నారు. ఇండియా కూటమిలో ఒడిషా ముఖ్యమంత్రి, బీజేడీ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ చేరుతారోలేదో తెలియదు. ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ నిర్ణయం మహారాష్ట్ర రాజకీయాలపై ఆధారపడి ఉంటుంది. అక్కడ ఆయన అన్న కుమారుడు అజిత్‌పవార్ ఎన్సీపీ చీలిక వర్గం నాయకునిగా ఏక్‌నాథ్ షిండే మంత్రివర్గంలో ఉప ముఖ్యమం త్రి హోదాలో కొనసాగుతున్నారు. ఆయన వేరుపడటం తో ఎన్సీపీ ఇంతకుముందే బలహీన పడింది. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను సంప్రదించకుండా రాహుల్ గాంధీ జోడోన్యాయయాత్రను ప్రారంభించ డం వల్ల సెక్యులర్ పార్టీలకు గుర్రుగా ఉంది. ఇండియా కూటమి నుంచి ఒక్కొక్క పార్టీ బయటికి వచ్చేందుకు ఆలోచనలు చేయడానికి ముఖ్యకారణం ఇదే. అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్‌తో పొత్తు కొనసాగుతుందని చెబుతూనే, ఆ పార్టీ కోరినన్ని సీట్లను ఇవ్వడానికి నిరాకరి స్తున్నారు.అలాగే, అఖిలేష్ యాదవ్ ఎంపిక చేసిన నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ యత్నాలు కొనసాగిస్తోంది. ఈ కారణంగా ప్రతిష్టాత్మకమైన రాయ బరేలీ స్థానాన్ని సైతం ఇవ్వదేమోనన్న అనుమానం కాంగ్రెస్ నాయకుల్లో బయలుదేరింది.ఈ స్థానానికి పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అమేథీ నియోజకవర్గంలో రాహుల్ గాంధీ ఓడి పోయారు. ఆయన కేరళలోని వయనాడ్‌లో క్రిందటి సారి విజయం సాధించారు. ఈసారి కూడా అక్కడే పోటీ చేయాలని ఆయనపై పార్టీ శ్రేణులనుంచి ఒత్తిడి వస్తోంది.అయితే, సోనియాకానీ, రా హుల్ కానీ, ఇంకా నిర్ణయించుకోలేదు.ఇండియా కూటమిలో నికరంగా మిగిలే పార్టీలు లాలూప్రసాద్ నేతృత్వంలోని ఆర్‌జేడీ. ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె. ఈ రెండు పార్టీల తో కాంగ్రెస్ పొత్తుకుదుర్చుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఆ పార్టీలు కోరినన్ని సీట్లు ఇవ్వడానికి కాంగ్రెస్‌కి అభ్యంతరం లేదు. బీహార్‌లో కులగణనను అమలు జరపాలని తమ పార్టీ, వద్దని బీజేపీ ఒత్తిడి తేవడం వల్లనే నితీశ్ తమ కూటమినుంచి బయటికివెళ్ళిపోయారని రాహుల్ అంటున్నారు. నితీశ్ లేకపోయినా, బీహార్‌లో మహాఘటబంధన్ సీట్లసర్దుబాటుచేసు కోగలదనీ, సామాజిక న్యాయం అంశంపై దృష్టిని కేంద్రీకరిస్తూ ప్రచారం చేస్తామని ఆయన అంటున్నారు. ఆయన వేరుపడటం తో ఎన్సీపీ ఇంతకుముందే బలహీనపడింది. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను సంప్రదించకుండా రాహుల్ గాంధీ జోడోన్యాయయాత్రను ప్రారంభించ డం వల్ల సెక్యులర్ పార్టీలకు గుర్రుగా ఉందిఇండియా కూటమిలో ఒడిషా ముఖ్యమంత్రి, బీజేడీ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ చేరుతారోలేదో తెలియదు. ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ నిర్ణయం మహారాష్ట్ర రాజకీయాలపై ఆధారపడి ఉంటుంది. అక్కడ ఆయన అన్న కుమారుడు అజిత్‌పవార్ ఎన్సీపీ చీలిక వర్గం నాయకునిగా ఏక్‌నాథ్ షిండే మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి హోదాలో కొనసాగుతున్నారు. ఆయన వేరుపడటం తో ఎన్సీపీ ఇంతకుముందే బలహీనపడింది. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను సంప్రదించకుండా రాహుల్ గాంధీ జోడోన్యాయయాత్రను ప్రారంభించ డం వల్ల సెక్యులర్ పార్టీలకు గుర్రుగా ఉంది. ఇండియా కూటమి నుంచి ఒక్కొక్క పార్టీ బయటికి వచ్చేందుకు ఆలోచనలు చేయడానికి ముఖ్యకారణం ఇదే. ఇండియా కూటమి నేతృత్వాన్ని నితీశ్ ఆశించారు. అయితే కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే పేరును ఖరారు చేయడం ఆయన అసంతృప్తికి కారణం.




# లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన లచ్చునాయక్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న లచ్చు నాయక్ 3 లక్షలు రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కారు. మెడిసిన్ సప్లయ్ చేసే కాంట్రాక్టర్ రాపోలు వెంకన్న నుండి డబ్బులు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు లచ్చు నాయక్ ఇంట్లో పట్టుకున్నారు. డబ్బులు ఇవ్వాలని ఇబ్బంది పెడుతున్నరంటూ వెంకన్న ముందుగా ఏసీబీ అధికారులకి సమాచారం అందించారు.**

అసలు లంచం ఇవ్వడానికి, తీసుకోవడానికి కారణాలు ఎంటి....
ఏసీబీ అధికారుల దాడుల ఎందుకు జరిగాయి
రాజకీయ కోణమా...
అగ్రవర్ణాల ఉద్యోగుల పథకమా....
అసలు జిల్లా జనరల్ ఆసుపత్రి లో
ఏమీ జరుగుతుంది.....
పూర్తి వివరాలతో మరో సంచికలో...




**తీన్మార్ న్యూస్ ప్రత్యేక కథనం.....త్వరలో**

# ముగిసిన జిల్లా ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ

వరంగల్, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంల గోదాం వద్ద ఈనెల 5వ తేదీ నుండి ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ ప్రారంభమై శుక్రవారం పూర్తయింది. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల గోదాం వద్ద ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ అనంతరం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ ను నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టిన మాక్ పోలింగ్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. మాక్ పోలింగ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ వాటి వివరాలను ఆర్డీఓ వాసుచంద్రను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. మాక్ పోలింగ్ లో నిష్పత్తి ప్రకారం 500 ఓట్లకు గాను 20 ఈవీఎంలను, వెయ్యి ఓట్లకు గాను 20 ఈవీఎంలను, 1200 ఓట్లకు గాను 12 ఈవీఎంలను, మొత్తంగా మాక్ పోలింగ్ లో 52 ఈవీఎంలను వినియోగించారు. ఈ సందర్భంగా మాక్ పోలింగ్ లో హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓట్లు వేయించారు. మాక్ పోలింగ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ రిజల్ట్, వివి ప్యాట్ల స్లిప్పులను లెక్కించి సరి సమానంగా ఉన్నాయని అధికారులు నిర్ధారించారు. మాక్ పోల్, లెక్కింపు , సరైన నిర్ధారణ అనంతరం సాయంత్రం ఈవీఎంలను పోలీస్ భద్రత మధ్య



స్ట్రాంగ్ రూమ్ కు తరలించి కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డీఓ వాసుచంద్ర సమక్షంలో అధికారులు సీల్ వేశారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట పశ్చిమ నియోజకవర్గాల లోని ఎఫ్.ఎల్. సి ప్రక్రియలో 1848 బ్యాలెట్ యూనిట్లు, 1019 కంట్రోల్ యూనిట్లు, 1212 వివి ప్యాట్లను ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ధ్రువీకరించింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వాసు చంద్ర, రమేష్, ఎన్నికల పర్యవేక్షకులు రమేష్, నాయబ్ తహశీల్దార్లు రంజిత్ కుమార్, హనీఫ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, దాసరి రాజేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, యాదగిరి, ఫాయాజ్, అనిల్ కుమార్, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలి

**- ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ రోజులు 200 పెంచి కనీసం కూలి 600 రూపాయలు ఇవ్వాలి**

**- పాలడుగు నాగార్జున డిమాండ్**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు కార్మిక సంఘాల సిఐటియు ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో మర్రిగూడ చౌరస్తా నుండి బస్టాండు కూడలి వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన రైతాంగ ధార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. కార్మికులు కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రైతుకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఉపాధి కూలీలకు రోజు కూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశ వెలిగిపోతుంది అచ్చేదిన్ ఆగయా విశ్వ గురువు ఆత్మనిర్భన్ భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత విధానాలు ఇచ్చిన ఏమి వర్గ పెట్టలేదని బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆమె ఇచ్చారని మిగిలిపోయింది అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల వరం చేస్తుందని ఊహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలను తెగ నమ్ముతుందని అన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రవేటికరం చేస్తుందని అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని అన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని సమ్మె హక్కును కాలరాస్తుందని పీఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీరారం చేస్తుందని ఆరోపించారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన




సూచనలను పాటించే పరిస్థితుల్లో లేదని నూతనంగా 12 గంటలు పని విధానం తీసుకురావడానికి కుట్ర చేస్తుందన్నారు. నాలుగు లేబర్ కూడా రద్దు చేయాలని కనీస వేతన చట్టాలను అమలు చేయాలని వెంటనే ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం ఐకెపి వివో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్కీం వర్కర్ ను పర్మనెంట్ చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న క్లైమ్లను పెండింగ్లో ఉన్న కార్డులను వెంటనే ఇవ్వాలని ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఏర్పుల యాదయ్య, సిపిఐ మండల నాయకులు బుర్ర శేఖర్, అబ్బనగొని కృష్ణయ్య, ఎరుకలి యాదయ్య, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.శోభ, కె.రజిత, జయశ్రీ, విజయలక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి జంపాల వసంత, ఏర్పుల పద్మ, ధనమ్మ, బి.అరుణ, పందుల పద్మ, దుర్గమ్మ, సైదాబీ, కౌసల్య, బాలమణి, ఐకెపి వివోఏల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రంగినేని చంద్రకళ, వంపు సుమలత, నక్క సిరియాల పద్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఒట్టిపల్లి హనుమంతు, ఊరు పక్క లింగయ్య, మంజుల, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నామ సైదులు, యాదయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ బి యాదయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లికి బదిలీ ఐన డిపిఆర్ఓ శీలం శ్రీనివాసరావు



**బదిలీ చేస్తూ సమాచార శాఖ ప్రత్యేక కమిషన్ ఉత్తర్వులు జారీ**

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): జిల్లాలో డిపిఆర్ఓగా పనిచేస్తున్న శీలం శ్రీనివాసరావును జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ చేస్తూ సమాచార శాఖ ప్రత్యేక కమిషన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన ఎస్ శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అభినందనలు తెలుపుతూ శుక్రవారం సాయంత్రం విధుల నుంచి విడుదల చేశారు. ఎస్ శ్రీనివాసరావు స్థానంలో ఇన్చార్జిగా సహాయ పౌర సంబంధాల అధికారి నియమించారు.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీలు

**- వాహనం తనిఖీ, రికార్డులు పరిశీలన**

**- చేసిన 108 ప్రోగ్రామ్ మేనేజర్ నజీరుద్దీన్**



రామన్నపేట, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో గల 108 అంబులెన్స్ ను అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. ఈ ఏం అర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108 ప్రోగ్రామ్ మేనేజర్ నజీరుద్దీన్, జిల్లా ఈఎంఈ శివరామ్ వాహనాన్ని తనిఖీ నిర్వహించి పలు సూచనలు చేశారు. వాహనంలో వైద్య పరికరాలు పలు రికార్డు లను పరిశీలించి అత్యవసర సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే స్పందించాలని రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి వీరమని, పైలట్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల లైబ్రేరియన్ ఉద్యోగానికి ఎంపిక



నేరేడుచర్ల, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామం విద్యార్థి ఉద్యోగం సాధించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగిన గురుకుల నియామకం కార్యక్రమం లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక అందించారు. సుమారు 2000 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఇందులో దిర్శించర్ల గ్రామం, నేరేడుచర్ల మండలం కి చెందిన మెండే శివ ప్రసాద్ యాదవ్ తండ్రి సైదులు గురుకుల స్కూల్ లైబ్రేరియన్ రాష్ట్ర 62వ ర్యాంక్ సాధించి గురుకుల స్కూల్ లైబ్రేరియన్ గా ఉద్యోగానికి సాధించాడు.

# అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

హనుమకొండ, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): ఈ నెల 21 నుండి నాలుగు రోజుల పాటు ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లను శనివారం నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ జాతర పనులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం జరుగుతున్న స్నాన ఘట్టాలను, పబ్లిక్ టాయిలెట్స్ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ శాఖ వారికి తగు ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లు, పనులు చేపడుతున్న వివిధ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏవైనా పనులు అసంపూర్తిగా ఉన్నట్లయితే వాటిని శనివారం నాటికి పూర్తి చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమీక్ష సమావేశానికి ముందు అమ్మవార్లను కలెక్టర్ దర్శించుకున్నారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి



నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఆత్మకూరు సిఐ సంతోష్, ఈవో శేషగిరి, పంచాయతీరాజ్ డిఇ లింగారెడ్డి, ఎస్ఆర్ఎస్పి డిఈ వేణుగోపాల్, ఎలక్ట్రిసిటీ ఏఈ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల భద్రత మరియు భరోసాపై అవగాహన సదస్సు

పెబ్బేరు, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): పెబ్బేరు షీ టీమ్,భరోసా టీమ్, సఖి టీమ్, చైల్డ్ లైన్ టీమ్ వనపర్తి శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఆడపిల్లల భద్రత మరియు భరోసాపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ మరియు భరోసా టీమ్ సభ్యులు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న వివిధ రకాల లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థల గురించి, డయల్ 100,బాల కార్మిక వ్యవస్థ-1098పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏకే శ్రీకాంత్ మాట్లాడుతూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కేతావత్ దశరథ్ నాయక్, గంధం రంగస్వామి, తిరుపతి, ఆర్డీఎస్ సభ్యులు హరికృష్ణ, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, భరోసా టీమ్ డిస్ట్రిక్ట్



కోఆర్డినేటర్ శిరీష, కీర్తి, చైల్డ్ లైన్ సభ్యులు అశోక్ కళాశాల విద్యార్థిలు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల - గ్రామీణ బంద్ విజయవంతం

దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): కేంద్ర బిజెపి ప్రభుత్వ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ 16 తేదీ శుక్రవారం వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ బంద్ విజయవంతం అయిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.విజయలక్ష్మి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారాన్ని వచ్చి 10 సంవత్సరాలు పూర్తయిన రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, కానీ నేటికీ ఉద్యోగ కల్పన పడిపోయిందని తెలిపారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని అన్నారు. అదేవిధంగా ప్రపంచంలోని 125 దేశాలలో ఆకలిలో భరత్ 111వ స్థానంలో ఉందని అన్నారు. 2023 లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షలు కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు. 2019-2022 మధ్యకాలంలో 1% శాతంగా ఉన్న బడా కార్పొరేట్ల వాస్తవ ఆదాయం 30% అభివృద్ధి చెందగా మరియు కేంద్ర ప్రభుత్వం పనుల వాటరు 243 శాతాన్ని పెంచిందని అన్నారు. ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధి సరైనవేత్తనం లేని కార్మికు కుటుంబాలు పెరిగిపోతున్నాయని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ల పరం చేస్తున్నది అనేక త్యాగలతో పోరాడి సాధించిన





కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానాల్లో 4.కొత్త లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కనీసం వేతనం నెలకు రూ.26000/- లు నిర్ణయించినందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదని వాపోయారు. ప్రతి వ్యక్తికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం, ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ దేశంలో ఎన్ ఈ పి న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 తీసుకొచ్చారని, ఈ పాలసీ అమలు అయితే పేద మధ్యతరగతి విద్యార్థులు నష్టపోతారని అన్నారు. అదేవిధంగా విద్యారంగం సర్వనాశనం అవుతుంది మరియు ప్రస్తుత భారత దేశంలో విద్యారంగానికి కనీస 30% శాతం నిధులు కేటాయించాలని కోరారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి 5%శాతం 7% శాతం నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, భారతీయ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి జంక్షన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చీరల ప్రసాద్, మండల అధ్యక్షుడు చిరంజీవి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట రాములు, పిఎన్ఎం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఎన్పిఆర్డి జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కే మాన్యం విష్ణు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి, అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షురలు శారద, ఆశ వర్కర్ మండల అధ్యక్షురాలు అనసూయ, గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలోనే కార్మికుల హక్కులు కాలరాశారు

**- కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోదీకి బుద్ధిచెప్పాలి**

**- భారత్ బంద్ ను విజయవంతం చేసిన ప్రజా సంఘాల నాయకులు**

జవహర్ నగర్, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): బీజేపీ పాలనలోనే నిత్యవసర ధరలు నింగినంటాయని, కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్లో భారత్ బందును పురస్కరించుకొని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నుండి కోళ్ళఫారం బస్టాండ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10ఏళ్ళ గడుస్తున్న రైతాంగ, కార్మికవర్గ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, కార్మికులకు కనీస వేతనం లేక కుటుంబ భారం ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి దొరుకుతుందంటే ప్రజా పోరాటాలతోనే సాధమైందని అన్నారు. ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే



బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి శివబాబు, కాప్రా మండల సీపీఐ పార్టీ కార్యదర్శి యాదగిరి, శివన్నారాయణ, రాజేశ్వరి, స్వరూప, రవినాయక్, ఎల్లయ్య, లక్ష్మణ్, తిరుపతి, ఆంజనేయులు, వెంకటమ్మ, తిరుపతి, మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా కలుకూరి సునీత నియామకం

**- ప్రతిభ ఉంటే చాలు.....అడ్డురాని పేదరికం**

**- పేదరికం జయించి ప్రభుత్వ ఉద్యోగం**

**- సంతోషం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపిన గ్రామస్తులు, మిత్రులు**



కలుకూరి సునీత

రామన్నపేట, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): ప్రతిభ ఉంటే చాలు, పేదరికం అడ్డు లేకుండా ఏదైనా సాధించవచ్చని చాటిచెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, లక్ష్మాపురం గ్రామానికి చెందిన కలుకూరి సునీత గురుకుల కళాశాలలో పిజికల్



నియామక పత్రం అందుకుంటున్న సునీత

డైరెక్టర్ గా ఉద్యోగం సాధించారు. తల్లి తండ్రులు రోజు వారి కూలీలు, కటిక పేదరికం, రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబ పరిస్థితి, కాయకష్టం చేసి కూతురును చదివించారు.

పేదరికం లో పుట్టి, చదవడానికి అవకాశమే లేని పరిస్థితుల మధ్యన విద్యాబ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదివి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో డిగ్రీ పూర్తి చేసుకొని, విశ్వవిఖ్యాతి పేరుగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పీజీ మొదటి స్థానంలో పూర్తి చేశారు. పోటీ ప్రపంచాన్ని తట్టుకొని, ఒకపక్క పేదరికం, మరో పక్కన కుటుంబాన్ని, చంటిబిడ్డను పోషిస్తూ, పార్ట్ టైం ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబానికి భారం కాకుండా తనకు తానే ఒక ప్రేరణగా పేదరికాన్ని ఎదుర్కొని చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రతిభ ఉంటే చాలు అని నిరూపించారు. అలాంటి వ్యక్తి గురుకుల కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా నియామక పత్రం అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, సునీత కి గ్రామస్తులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు.

# అక్రమ వెంచర్లలో ప్లాట్ల విక్రయాలను నిలిపివేయాలి

**డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): అసైన్డ్ భూములను అక్రమంగా కబ్జా చేసి, ప్లాట్లుగాహొవిక్రయిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కాగజ్ నగర్ మండలం ఈస్గాంలోని శివ మల్లన్న ఆలయ సమీపంలో ఉన్న సర్వే నెం.190 లో అసైన్డ్ భూముల్లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు ప్లాట్లను విక్రయిస్తున్నారని ఆరోపించారు. సాగు కోసం కేటాయించిన అసైన్డ్ భూములను ప్లాట్లుగా విభజించి విక్రయించడం నేరమన్నారు. రెవిన్యూ అధికారుల కనుసన్నలోనే ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయని అనుమానం కలుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా అసైన్డ్ భూములనుహొ లేఅవుట్లుగా మార్చిన రియల్ ఏస్టేట్ వ్యాపారులపై జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులు తక్షణమే స్పందించి పూర్తి విచారణ జరుపాలని డిమాండ్ చేశారు.

**ఎస్పీఎంలో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు జరుపాలి:డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**

సిర్పూరు పేపర్ మిల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వం వెంటనే ట్రేడ్ యూనియన్ ఎన్నికలు జరుపాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిర్పూరు పేపర్ మిల్ (ఎస్పీఎం) లో కార్మికుల



గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు శుక్రవారం ఆయనను కలిసి మెమోరండం అందజేశారు. అనంతర ఆయన మాట్లాడుతూ జేకే కంపెనీ యాజమాన్యం కార్మికుల కష్టాలు తీర్చడంలో విఫలమైందన్నారు. యాజమాన్యం కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ, హక్కులను కాలరాస్తుందన్నారు. స్థానికులకు తక్కువ జీతాలు చెల్లిస్తూ, స్థానికేతరులకు మాత్రం అత్యధిక జీతాలు చెల్లిస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యలపై యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే అణగతొక్కుతున్నారని అన్నారు.కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం లేదన్న ఆయన ప్రమాదం జరిగితే పరిహారం చెల్లించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.కార్మికులకు ఉద్యోగ భద్రత లభించాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం సమర్పించిన వారిలో ఐక్యవేదిక నాయకులు నాగేశ్వరరావు, అంబాల ఓదేలు, రాజనరసయ్య, ఆనంద్ కుమార్, పొన్న రమేష్, శివప్రసాద్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ మండల అధ్యక్షుడిగా నేతుల నారాయణ

పెబ్బేరు, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెబ్బేరు మండల రూరల్ బీజేపీ అధ్యక్షుడిగా గుమ్మడం గ్రామానికి చెందిన నేతుల నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు బిజేపి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. బీజేపీ సిద్ధాంతాలు, ఆదర్శాలకు అనుగుణంగా పార్టీని మరింత పటిష్టపరిచి విస్తరింపజేయాలని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వహిస్తానని, కార్యకర్తలు, కమిటీలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నేతుల నారాయణ తెలిపారు. కాగా నారాయణ గతంలో ఏబీవీపీ డివిజన్ అధ్యక్షులుగా బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సీతారాములు, వనపర్తి అసెంబ్లీ కన్వీనర్



శ్రీనివాస్ గౌడ్, జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్ యాదవ్, బిజెపి సీనియర్ కార్యకర్త మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలి

**- లేదంటే నరేంద్రమోడీ ని గద్దె దించాలి**



గరిడేపల్లి, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న, రైతాంగ, కార్మిక, ఉద్యోగ నిరంకుశ విధానాలు నశించాలి అంటే, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రమోడీ నాయకత్వం లోని బిజెపి ని చిత్తు చిత్తుగా ఓడించాలని, దేశా వ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా గరిడేపల్లి లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ గరిడేపల్లి మండల కేంద్రం లో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐ ఎఫ్ టీ యు, ఐ ఎన్ టి యూ సీ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న సమ్మె ను నిర్వహించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి మెయిన్ చౌరస్తా లో సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సభలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకుబ్, మైబెల్లి, ఐ యఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు కామళ్ళ నవీన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, లు మాట్లాడుతూ, కేంద్రం లోని నరేంద్రమోడీ ప్రభుత్వం నియంత లాగ పాలన చేస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేసి కార్మికుల హక్కులను హరిస్తున్నారని, తమకు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని ఢిల్లీ కి వెళ్ళుచున్న రైతులను, బారికేడ్లు అడ్డంగా పెట్టి, లాటీ ఛార్జి చేసి, ఎక్కడి కక్కడ నిర్బంధం కొనసాగిస్తూ ఢిల్లీకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని వారు అన్నారు. ఈ నిర్భందాలు పోయి, మన హక్కులు కాపాడాలంటే బిజెపి ని గద్దె దించటమే మార్గం అని వారు అన్నారు. అంతకు ముందు కార్మికులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామ పంచాయతీ వర్కర్స్, భవన నిర్మాణ కార్మికులు, కార్పెంటర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి

**– మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి 200 రోజుల పని దినాలు రోజు కూలి 600 కు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శుక్రవారం నల్గొండ మండలం, జి చెన్నారంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ ప్రభుత్వ ధనాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతూ కార్మిక చట్టాలను మార్పు చేస్తూ ప్రజలను బానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం పార్లమెంట్లో ఆమోదించాలని సమాన పనికి సమాన వేతనం అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కట్ట అంజయ్య, గ్రామపంచాయతీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు, సిఐటియు వివిధ రంగాల కార్మికులు జిల్లపల్లి మంగా, బొల్లం సత్తయ్య, సైదులు, ఉప్పునూతల శ్రీను, శైలజ, శ్రీశైలం, మారగోని అంజయ్య, మేడగోని మారయ్య, లింగమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన తీర్మానం ప్రవేశ పెట్టిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**– కులగణనతో భావితరాలకు మరింత మేలు**

**– కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): కులగణనతో భావితరాలకు మరింత మేలు జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో భాగంగా ఎన్నికల ముందు రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం రోజు శాసన సభ లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సర్కార్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశ పెట్టిన బిసి బిల్లు, కుల ఘణనకి సంబంధించి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వరికుప్పల సుధాకర్ మాట్లాడుతు బిసి కుల ఘణన బిల్లు తోటి తెలంగాణ లోని బిసి జనాభకి లబ్ధి చేకూరుతుందన్నారు. కుల గణనతో అందరి తలరాతలు మారతాయని, భావితరాలకు మరింత మేలు జరుగుతుందన్నారు. కుల గణన ప్రక్రియ పూర్తయితే జనాభా శాతం ప్రకారం అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఇటు సామాజిక పరంగా కానీ, ఆర్థిక పరంగా కాని, రాజకీయ ఎదుగుదల, విద్యా పరంగా, ఉద్యోగ పరంగా అన్నీ రకాలుగా మేలు చేకూరబడుతున్న ఈ యొక్క బిల్లుకు బిసి కులాల వారు హర్షం వ్యక్తం చేయవలసిన విషయం అన్నారు. ఈ కుల గణన సామాజిక మార్పులకు నాంది పలుకుతూ అరుదైన రికార్డు సృష్టిస్తుందన్నారు. అంబేద్కర్, పూలే ఆలోచనా విధానంతో సీఎం రేవంత్ రెడ్డి అట్టుడుగు వర్గాలకు మేలు చేస్తున్నారని, రిజర్వేషన్‌లతో నిమిత్తం లేకుండా నామినేటెడ్ నుంచి కేబినేట్ పదవుల వరకు అట్టడుగు వర్గాలకు అగ్రుపీఠం వేస్తున్నారని కొనియాడారు.

# మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం

**– కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి**



జవహర్ నగర్, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): ప్రజా పరిపాలనను ప్రజలకు అందిద్దామని, అధికారులు పనుల్లో అలసత్వం ప్రదర్శించరాదని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అభివృద్ధి పనులకై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవికాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్, శానిటరీ పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు ఎంత వరకు పెండింగ్లో ఉన్నాయి. ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు ఫీల్డ్లో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, శానిటరీ, బిల్ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రిక్షావాల పొట్టకూటికోసం ధర్నా రాస్తారోకో

**– నెలవారీ కిస్తీలు కట్టలేకపోతున్నాం**

**– బ్యాంకర్లు ఆటోలను జప్తు చేసుకుంటాం అని బెదిరింపు**



రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్లా జిల్లా తంగాళ్లపల్లి మండలకేంద్రంలో ఆటో డ్రైవర్లు రోడ్డుపై బైఠాయించి ఆటో యూనియన్ అధ్యక్షుడు బండి దేవేందర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల డిమాండ్లను పరిస్కరించాలనిహామహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వలన మేము ఎంతో ఆర్థికంగా నష్టపోతున్నామని, కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే బ్రతుకులు మారుతాయని అంటే నే ఓటు వేసి గెలిపించుకున్నామని. కానీ మా బతులనే ఆగం చేస్తారని అనుకోలేదని, ఇంట్లో పెళ్ళాం, పిల్లలకు పుటగడవడం కష్టంగా ఉ ందని ఆటోలకు నెలవారీ కిస్తీలు కట్టలేక ఆటోలను లోన్ ఇచ్చిన బ్యాంకులు ఆటోలను జప్తు చేసుకుంటున్నాయని మా లాంటి చిన్న చితక బతుకుల కడుపుకొట్టడాం బాధాకరం అని ప్రభుత్వం చాలా రకాల పథకాలు ఉండగా వాటిని అమలు చెయ్యక ఉచిత బస్సు వలన కేవలం ఆటోలను మాత్రమే నష్ట పరుస్తున్నాయని ప్రభుత్వం వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించకపోతే ఆటోలను రోడ్డుపైన నిలిపి తగులబెట్టేస్తాం అని ఆవేదనతో అన్నారు. కనిసం రోజుకు వంద రూపాయలు కూడా రావడంలేదని ఆటో డ్రైవర్లు నిరసన చేశారు. ఇట్టి కార్యక్రమంలో తంగళ్లపల్లిహా మండల ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి

**– యూ ఎస్ పి సి**



రామన్నపేట, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిలిపివేయాలని, ఆదాయపన్ను స్లాబులను కనీసం 8 లక్షలకు సవరించాలని, సిపీఎస్ & పిఎఫ్ఆర్డిఏ లను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, ఎన్ఈపి–2020 ని ఉపసంహరించుకోవాలి, విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేస్తూ, సార్వత్రిక సమ్మెకు మద్ధతుగా మండలంలోని వివిధ పాఠశాలల్లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పాఠశాల విధుల అనంతరం రామన్నపేట మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో యూ ఎస్ పి సి జిల్లా, మండల నాయకులు ముసుగు వెంకట్ రెడ్డి, కంచి రవికుమార్, బోయ రాములు, బొక్క వెంకట్ రెడ్డి, కట్ట మల్లయ్య, సిలివేరు అనిల్ కుమార్, బి.లింగయ్య, ఎండీ.నజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు న్యాయం

**– కో ఆప్షన్ దంపతులు కాంగ్రెస్ తీర్థం**



జవహర్ నగర్, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులయ్యే అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని భావించిన మేము కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నామని కో ఆప్షన్ దంపతులు శ్వేతాముఖేష్ అన్నారు. ఏఐసీసీ ఇంఛార్జీ దీపాదాస్ మున్సీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ కి చెందిన కోప్షన్ సభ్యురాలు శ్వేతాముఖేష్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్వేతాముఖేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని, అద్భుతమైన పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. జవహర్నగర్ అభివృద్ధికోసం కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిరిగి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించాలి

**వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతర వైద్య సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య**



జనగామ, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): శుక్రవారం విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. జిల్లాలోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన ఉండాలని, టీచర్లకు సూచించారు. ప్రతి సబ్జెక్టుల్లోని పలు అంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. అనంతరం జిల్లాలోని ధర్మకాంచలో ఉన్న పీహెచ్ సీని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. పేషంట్ లకు ఇబ్బంది కలగకుండా ఆసుపత్రి సిబ్బంది విధిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీ సెక్షన్ లను తగ్గించాలన్నారు. నార్మల్ డెలివరీలు ప్రోత్సహించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి మెమోలు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ వో శ్రీదేవి, డీఈఓ రాము, సిబ్బంది, టీచర్లు, విద్యార్థినీవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజేపి సర్కార్

**– గ్రామీణ బంద్ సందర్భంగా సిఐటియు ఆద్వర్యంలో ర్యాలి**



రామన్నపేట, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): కేంద్ర బిజేపి ప్రభుత్వ కార్పోరేట్, మతతత్వ విధానాలపై కార్మికుల దిక్కార పతాకం కార్మికుల సమ్మె అని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో సిఐటియు ఆద్వర్యంలో కార్మిక సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలి నిర్వహించి సుభాష్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ మోడీ ప్రభుత్వం పదేళ్ళ పాలనలో కార్మికులు, రైతులు, కూలీలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. కార్పోరేట్లకు అనుకూలమైన చట్టాలు తీసుకువచ్చి దేశాన్ని దోచుకుతింటుందన్నారు. మతం పేరుతో వైషమ్యాలు సృష్టించి అధికారమే లక్ష్యంగా పనిచేస్తుంది. నాలుగు




లేబర్ కోడ్, మూడు రైతు చట్టాలతో రైతులు, కార్మికులను నిర్వీర్యం చేస్తూందన్నారు. ఐసిడిఎస్ లకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించి అంగన్ వాడీ వ్యవస్థను ప్రశ్నార్ధకంగా మారుస్తుందన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, వ్య.కా.స జిల్లా ఉ పాధ్యక్షులు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, అంగన్ వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బాదె మంజూల, లలిత, బద్రున్నిసా, సుజాత, నకిరేకంటి రాము, భూడిద భిక్షం, వంగాల మారయ్య, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, దండిగ అంజయ్య, గంటెపాక శివ కుమార్, బల్గూరి అంజయ్య, మీర్ ఖాజాఅళి, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా విస్తృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలి



రామన్నపేట, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): ఆదివారం ఆత్మకూరులో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. ఆహ్వాన పత్రాలను ఆవిష్కరిస్తూ, నిరంతరం ఉపాధ్యాయ సంక్షేమం కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న ఏకైక సంఘం టిఎస్ యుటిఎఫ్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, విశిష్ట అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావా రవి హాజరు కానున్నారు. కావున ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలువేరు అనిల్ కుమార్, సీనియర్ నాయకులు మట్టా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సోని, సభ్యులు కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గీత, విజయ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పీఈటీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి మేడారం జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్



రాజాపేట, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, చల్లూరు గ్రామంలో జరిగే యాదాద్రి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్స్ ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు యాదాద్రి మేడారం కమిటీ సభ్యులు మరియు బేగంపేట, గౌరాయపల్లి, రఘునాథపురం గ్రామాల గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి 24 తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే జాతరకు హాజరుకావాలని బీర్ల ఐలయ్యను నిర్వాహకులు కోరారు.

# పుట్టగూడెం తండాలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**- రాజాపేట లో భారీ ప్రదర్శన**
**- సాంప్రదాయ దుస్తులతో గ్రామం అంతా కలిసి చేసుకున్న పండుగ**



రాజపేట, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, పుట్టగూడెం తండా సేవాలాల్ గుట్టపైన సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ, జయంతి శుక్రవారం ఘనంగా నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టగూడెం గ్రామం అంతా కలసి సంతోషంగా సాంప్రదాయ దుస్తులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు బిందెలతో వేప కొమ్మలతో వచ్చి సెవాలాల్ మహారాజ్ ఆరాధ్య దేవత అయిన మేరమ్మ యడి కి జలాబిషేకం అనంతరం సంత్ సేవాలాల్ మహారాజు కి భోగ్ భండార్ చేశారు. అనంతరం సెవలాల్ యొక్క జీవిత చరిత్ర గురించి 18వ శతాబ్దం లో గిరిజనుల



కోసం చేసిన పోరాటం గురించి స్మరించుకుంటు తండా వాసులు ఘనంగ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, తహశీల్దార్ దామోదర్, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రామ చంద్ర రెడ్డి, ఎంపీఓ దినకర్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్ద మనషి లచ్చు నాయక్, విఠల్ నాయక్, రాములు నాయక్, రాంజీ నాయక్, దేవుల నాయక్, లక్ష్మణ్ నాయక్, మాన్య నాయక్, మంచా నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం రాజాపేట లో ప్రధాన వీధుల గుండా సంతు సేవాలాల్ చిత్రపటంతో భారీ ప్రదర్శన ఊరేగింపు నిర్వహించారు. పాటలు పాడుతూ సంతు సేవాలాల్ గొప్పతనాన్ని వివరిస్తూ సాంప్రదాయ దుస్తులతో నృత్యాలు చేస్తూ పుట్టగూడెం గ్రామం అంతా పాల్గొన్నారు.



# భారత్ బంద్, సమ్మె విజయవంతం




రాజాపేట, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా శుక్రవారం నాడు జరిగిన గ్రామీణ భారత్ బంద్, సమ్మె రాజపేట మండలంలో ప్రజలందరూ పాల్గొని సంపూర్ణంగా విజయవంతం చేశారు. రాజపేట వివేకానంద విగ్రహం నుండి బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణ పురవీధుల గుండా ప్రదర్శన నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం, ఏఐటీసీ మండల కార్యదర్శి మూలపోషయ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలని అన్నారు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని అన్నారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రివర్గం నుండి తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలని అన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెన్షన్ 10000 రూపాయలు అందరికీ ఇవ్వాలని అన్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నష్టం చేసే విధానాలు తీసుకొస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని విస్తరింపచేసి 200 రోజులకు పెంచాలని రోజుకు 800 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు దయ్యాల సిద్దులు, ఐఎఫ్టియు నాయకులు బుగ్గ నరసింహులు, నాయకులు ఎమ్మె బాలరాజ్, కోయ బాబు, సిఐటియు నాయకులు మహేష్, రాజ్యం సిద్ధి లింగం, బాల్ది శ్రీశైలం, జూకంటి చంద్రయ్య, కాకర్ల మల్లేష్, పుప్పాల మల్లేష్, దోమల పాండు, బచ్చలి నర్సింహులు, ఎర్ర గోకుల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

**- పాల్గొన్న అంగన్వాడి, మిషన్ భగీరథ, స్కూల్ స్వీపర్లు, ఆశామిత్రలు**




రాజాపేట, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మె ను గ్రామీణ బంధ్ ను రాజపేట మండలం లోని సిఐటియు సంఘం తరుపున మిషన్ భగీరథ యూనియన్ మరియు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ మరియు స్కూల్ స్విపర్స్ యునియన్ మరియు పశుమిత్ర యూనియన్ సంఘాలు రాస్తారోకో నిర్వహించి సమ్మెను జయప్రదం చేసారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న మాట్లాడుతూ కనీస వేతనం కల్పించాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను పెంచాలన్నారు. ఐసిడిఎస్ ను సంస్థాగతనం చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు కల్పించాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐపిఎఫ్ కల్పించాలని, కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఐసిడియస్ నీ నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని నిధులలో కోత విదుస్తున్నదని విమర్శించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి కార్మికులకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తున్నదని ఎనిమిది గంటల పని విదానంను పన్నెండు గంటలకు వెసులుబాటు కల్పిస్తూ యాజమాన్యాలకు అనుకూలంగా 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు నష్టం చేశారని తెలియజేశారు. మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు రోజు రోజుకు పెంచుతూ పేదలపై బారాలు మోపుతూ నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మె ను గ్రామీణ బంద్ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలు పాల్గొని సమ్మెను జయప్రదం చేశారు. సమ్మెలో భాగంగా పసుమిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వడ్లకొండ వరలక్ష్మి, మిషన్ భగీరథ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సంపత్, అంగన్వాడీ యూనియన్ నాయకులు భూలక్ష్మి, శోభ, గౌరమ్మ, సరిత, మిషన్ భగీరథ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్, స్కూల్ స్విపర్స్ యునియన్ అధ్యక్షులు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ కమిటీ చైర్మన్లుగా ఊరే లక్ష్మణ్, అంగిరేకుల గోపాల్

**- డైరెక్టర్లతో కలిసి బాధ్యతలు స్వీకరణ**

యాచారం, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మాల్ వీటినగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్గా ఊరే శ్రీదేవి లక్ష్మణ్, గొడుకొండ్ల వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్గా అంగిరేకుల లక్ష్మమ్మ గోపాల్ ఎన్నికయ్యారు. వెంకటేశ్వర స్వామి కొండపైన శుక్రవారం రోజు ఉదయం డైరెక్టర్లతో కలిసి పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గొడకొండ్ల మాల్ వెంకటేశ్వర్ నగర్ గ్రామ ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వూరే లక్ష్మణ్ మాట్లాడుతూ, నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేవాలయ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో



గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు,వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, విలేకరులు, అధికారులు తధితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తీర్థం పుచ్చుకున్న వడ్డేపల్లి బిఆర్ఎస్ నాయకులు





హనుమకొండ, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): ఇటీవల నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ కమలదళంలో చేరిన వడ్డేపల్లి స్థానికులు కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ కు అండగా ఉండేందుకు సొంత వడ్డేపల్లి వాస్తవ్యులు నేడు హుజురాబాద్ మాజీ శాసన సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికి ఓరుగల్లు గడ్డపై బిజెపి బలోపేతానికి కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మత్స్య సంఘం అధ్యక్షులు నర్సింగం, ఉపాధ్యక్షులు కోటి, ప్రధాన కార్యదర్శి శంకర్ మరియు డివిజన్ భారాస ప్రధాన కార్యదర్శి కటకం యాదగిరి, మాజీ డివిజన్ అధ్యక్షుడు అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రోకుల సతీష్, సాగర్ గౌడ్, ఎథిరాజుల ఎల్లేశ్వర్, నరేష్ మరియు 50 మంది ముఖ్య నాయకులకు అభినవ్ భాస్కర్ నేతృత్వంలో ఈటల రాజేందర్ కండువా కప్పారు. అనంతరం ఈటల రాజేందర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడై ఢిల్లీలో బిజెపిలో చేరిన యువ నాయకుడు అభినవ్ భాస్కర్ కు మీరంతా అనాడు మహనీయులు స్వర్గీయ ప్రణయ్ భాస్కర్ కు ఎలా అయితే అండగా ఉన్నారో అలాగే ఉండి నగరంలో బీజేపిని అధికారం వైపు నడిపించే విధంగా కృషి చేయాలని కోరారు. అనాడు వడ్డేపల్లి గ్రామం అండగా ఉన్నందుకే ప్రణయ్ భాస్కర్ రాజకీయాల్లో చిరస్మనీయుడిగా ఉన్నారని ఈనాడు అలాగే అభినవ్ కు అండగా ఉంటే ఉజ్వల భవిష్యత్తుతో మంచి సేవ చేస్తారని ఈటల అన్నారు. దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం కొలువుదీరనుందని కాబట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పార్టీకి ఓటేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే మంద ఐలయ్య, ఉమ్మడి వరంగల్ పూర్వ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, జమ్మికుంట జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి కుల గణన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

**- వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి**
**- మండ్ల దేవన్న నాయుడు**
**తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్**



పెబ్బేరు, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి కులగనన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం లభించింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత దీని అతిపెద్ద నిర్ణయమని ఒక ప్రకటన ద్వారా విలేకరులకు తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు తెలిపారు. సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా మెరుగుపడాలని కుల గణన పై నిర్ణయం తీసుకున్నారు అని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి బోయలు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారు. వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి ఎన్నికల ముందు అప్పటి పిసిసి రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టో వాల్మీకి జాబితాలో చేరుస్తానని మాట ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఎస్టీ జాబితాలో కృషి చేస్తారని భావిస్తున్నామన్నారు.

# యాదాద్రి అభివృద్ధి నిధుల దుర్వినియోగం

**- జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలి**
**- అసెంబ్లీలో కోరిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ సాగు, తాగునీటికి నోచుకోలేదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన ఆలేరు నియోజకవర్గం సమస్యల గురించి చర్చించారు.

గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గంధ మల్ల ప్రాజెక్టును ప్రపోజ్ చేశారని చెప్పారు. బస్వాపురం ప్రాజెక్టును 0.8 టీఎంసీలకు చేస్తే సుమారు 1.88 లక్షల ఆయకట్టు సాగులోకి వచ్చేదని చెప్పారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లుగా ఈ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్వాపురం ప్రాజెక్టును 2017లో 9.8 టీఎంసీలకు పెంచుతున్నట్లు ప్రకటించి ఒక రూపాయి కూడా నిధులను విడుదల చేయలేదన్నారు.

సూర్యాపేట జిల్లాకు నీళ్లు తీసుకోపోవడం కోసం స్వలాభం కోసం పెంచారని ఆరోపించారు. దీని వలన ఈ ప్రాంతానికి నీరు రాకపోగా బస్వాపురం, రుస్తాపురంతో పాటు మరి కొన్ని గ్రామాలు పూర్తిగా ముంపుకు గురి అవుతున్నాయన్నారు. గంధ మల్ల ప్రాజెక్టు పూర్తి అయితే సుమారు 10 మండలాలు సస్యశ్యామలం అవుతాయని, దీనిపై దృష్టి సారించి ఈ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. యాదాద్రి అభివృద్ధి పేరుతో దాదాపు 1500 కుటుంబాలు నిర్వీర్యం అయ్యాయని, వారు అన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి పేరుతో రూ. 1400 కోట్లు ఖర్చు చేసి 50% నిధులు స్వలాభం కోసం వాడుకున్నారని దీనిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించి జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయించాలని కోరారు. యాదాద్రి అభివృద్ధి పేరుతో ఉపాధి కోల్పోయిన బాధితులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సీఎంను కోరారు. మోటకొండూరు మండలం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు అక్కడ స్వంత ప్రభుత్వ భవనాలు కూడా ఏర్పాటు చేయలేదని చెప్పారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లంతా గుంతలతో దారుణంగా తయారయ్యాయని, ఈ రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

# భార్యభర్తల మనస్పార్థలు... భార్య అదృశ్యం



జవహర్ నగర్, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): భార్యభర్తల మధ్య మనస్పార్థాలతో భార్య అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం యాప్రాల్ ప్రాంతంలో లకొత్ సురేష్, భార్య మౌనిక, కుమారుడితో కలిసి నివాసముంటున్నాడు. భార్యభర్తల మధ్య మూడు రోజులుగా గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో మౌనిక(22) ఈ నెల 15న ఇంటి నుంచి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు.

సురేష్ పని నిమిత్తం బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి భార్య మౌనిక కనిపించలేదు. దీంతో ఆమె ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్టే స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బాజ శ్రీనివాసులు కు పరమర్శ



**- కాంటెస్టడ్ ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్**

దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, చిలకటోనీ పల్లి గ్రామానికి చెందిన బాజా శ్రీనివాసులు ద్విచక్ర వాహనంపై ప్రమా శాతం కింద పడడంతో కాంటెస్టడ్ ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్ పరమశించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా, నాగవరం నుంచి చిలకటోనీ పల్లి గ్రామానికి వెళ్తుండగా కొత్తకోట మండలం కోటి లింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర ద్విచక్రవాహనం అదుపుతప్పి క్రింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స నిమిత్తం తరలించారని తెలిపారు. సమాచారం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి చికిత్స పూర్తి సమాచారం డాక్టర్ ని అడిగి తెలుసుకున్నారు.

# మున్సిపల్ చైర్మన్ నీ మాదిగ ఉద్యోగస్తులు ఘనంగా సన్మానము



నేరేడుచర్ల, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): మాదిగ ఉద్యోగస్తులు తరఫున నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నుకోబడినటువంటి బచ్చలకూరి ప్రకాష్ ను శుక్రవారం సూర్యాపేట జిల్లా మాదిగ ఉద్యోగస్తుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పగడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండల ఉద్యోగస్తులంతా కలిసి చైర్మన్ ని కేక్ కట్ చేపించి శాలువాళ్ళతో పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సన్మానానికి ఎంఈఎఫ్ మాదిగ ఉద్యోగస్తులంతా పాల్గొన్నారు.

# దేవులపల్లి రమేశ్ కు శ్రీశ్రీ కళా వేదిక ప్రశంసలు



సిద్దిపేట, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): సిద్దిపేట జిల్లా నంగునూరు, మండల కేంద్రానికి చెందిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల తెలుగు అతిథి ఉపాధ్యాయుడు, రచయిత దేవులపల్లి రమేశ్, (ISO ఐ.ఎస్.ఓ) గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ. శ్రీ శ్రీ కళావేదిక, ఆధ్వర్యంలో ఇటీవల" నైజం" అనే అంశంపై నిర్వహించిన కవిత పోటీలో అంతర్జాల కవితల పోటీల్లో పాల్గొని కవిత గానం చేసినందుకు ఉత్తమ కవిత నిలిచినందుకు అంతర్జాతీయ స్థాయిలో అభినందనలతో శ్రీశ్రీ కళావేదిక, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కత్తిమాండ ప్రతాప్, మరియు సంస్థ ప్రతినిధులు రమావతి, ఈశ్వరి,లలిత, సంపత్, భాగ్యలక్ష్మి, అభినందిస్తూ అంతర్జాలం ద్వారా పంపిన ధ్రువపత్రాన్ని, రచయిత దేవులపల్లి రమేశ్ కు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



పెబ్బేరు, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన తెలుగు చాపల బీసన్న గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ నాయకులు భరత్ కుమార్ రెడ్డికి తెలియజేయగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఇట్టి విషయాన్ని తెలుపగా స్పందించిన మేఘారెడ్డి దాతృత్వం చాటుకున్నారు. 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గ్రామ అధ్యక్షుడు చిన్నోడు, బాపన్ పల్లి రమేష్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్, పెద్దింటి రామకోటి, మాజీ వార్డు మెంబర్ ఆంజనేయులు, కటికల బీసన్న, చిన్న కురుమన్న, మృతుని కుటుంబానికి శుక్రవారం అందజేశారు. మృతుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# దుబాయి కరెన్సీ మార్పిడి పేరుతో మోసం

జడ్చర్ల: దుబాయి కరెన్సీ మార్చుకుని లాభపడాలనుకున్న దంపతులను గుర్తు తెలియని వ్యక్తి నిలువునా ముంచాడు. వారి నుంచి రూ.5 లక్షలు తీసుకుని ఉడాయించిన ఘటన ఆదివారం జడ్చర్లలో జరిగింది. సీఐ రమేశ్‌బాబు, ఎస్సై లెనిన్ కథనం మేరకు వివరాలు.. మహబూబ్‌నగర్‌లోని మదీన మసీదు సమీపంలో నివాసం ఉంటున్న సిరాజుద్దీన్ ఆప్టికల్స్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈయనకు వద్దకు వారం రోజుల క్రితం గుర్తు తెలియని ఓ వ్యక్తి వచ్చి తన వద్ద దుబాయ్ కరెన్సీ (దిర్‌హమ్) ఉందని, వాటిని తీసుకుని ఇండియన్ కరెన్సీ ఇవ్వాలని కోరాడు. కరోనా సమయంలో తన వద్ద దిర్‌హమ్స్ ఉండి పోయిందని చెప్పుకొచ్చాడు. తన వద్ద ఉన్న దిర్‌హమ్స్‌ను చూపించాడు. ఇండియన్ రూపాయి విలువ ప్రకారం సుమారు 35 లక్షల వరకు ఉంటుందని, వాటిని తీసుకొని రూ.10 లక్షలు ఇవ్వాలని కోరాడు. జడ్చర్లలోని రైల్వేగేటు సమీపంలో గ్రంథాలయం వద్దకు రావాలని సిరాజుద్దీన్, ఆయన భార్య యాస్మిన్‌ను సూచించాడు. అక్కడికి ఎందుకు రావాలని వారు ప్రశ్నించడంతో దిర్‌హమ్స్ అక్కడే ఉన్నాయని తప్పుదోవ పట్టించాడు. అత్యాశకు పోయిన వారు ఆదివారం జడ్చర్లకు చేరుకుని రూ.5 లక్షలు దుండగుడికి ఇచ్చారు. అతను దుబాయి కరెన్సీ ఉందని ఓ సంచి ఇచ్చాడు. వారు సంచి తెరచి చూడగా అందులో కాగితాలు కనిపించాయి. దుండగుడిని పట్టుకునేందుకు యత్నించగా అతను మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై ఉడాయించాడు. బాధితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ రమేశ్‌బాబు, ఎస్సై లెనిన్ బృందం ఘటనా స్థలాన్ని చేరుకొని విచారణ చేశారు

# అధికారులు సిద్ధంగా ఉండాలి

**ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్**

**ముగిసిన సెక్టోరల్ అధికారుల రెండవ లెవల్ శిక్షణ కార్యక్రమం**

**19 తేదీన విధులు నిర్వహించే అధికారులు రిపోర్ట్ చేయాలి**




తాడ్వాయి, ఫిబ్రవరి 16 (తీన్మార్ న్యూస్): మేడారం మహా జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబద్ధత, అంకితభావంతో పనిచేసి, మేడారం జాతరను విజయవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ అన్నారు. శుక్రవారం మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతర విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ, జాతరలో విధులు నిర్వహించే అధికారులకు శిక్షణా నేటితో ముగిసింది అని అధికారులు జాతర విధులలో పాల్గొనడానికి సిద్ధంగా ఉండాలి అని అన్నారు.జాతర విజయవంతానికి అధికారులు కృషి చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని తెలిపారు. జంపన్నవాగు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏ మాత్రం విధులలో ఏమరుపాటుగా వ్యవహరించరాదని తెలిపారు. జాతర పరిసరాల్లో భక్తులకు అర్థమయ్యేలా ఆర్ &బి శాఖవారు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జనసముహం లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం 24 గంటలు చేయాలన్నారు. దుర్వాసన రాకుండా ఎప్పటికప్పుడు గల్ఫర్ తో శుభ్రం చేస్తుండాలన్నారు. జాతర చుట్టూ 5 కి.మీ. పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్ లు, మాస్కులు ఇవ్వాలన్నారు. అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య పరంగా మందులు అందుబాటులో పెట్టుకొని సర్వ సన్నద్ధంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఆలయ అలంకరణ, లైటింగ్, పరిసరాలు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జాతర నిర్వహించాలని అన్నారు. ఇంజనీరింగ్, పారిశుద్ధ్య సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలన్నారు. శాఖలవారు సెక్టార్లను అంతర్గతంగా విభజించి, సిబ్బందికి షిఫ్టులవారీగా విధులు అప్పజెప్పాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని ఖచ్చితంగా అమలుచేయాలని అన్నారు. జాతరలో పేపర్, క్లాత్, జూట్ సంచులను వాడాలన్నారు. మహా జాతర ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా జరుపుకోవాలనే సందేశం ప్రతి ఒక్కరికీ తెలియాలి.గద్దెల వద్ద విధులు నిర్వర్తించే వారు సహనం కోల్పోకుండా భక్తులకు సేవాలందించాలన్నారు. జాతర నిర్వహణ ప్రతిసారి ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని, గతం కంటే మెరుగైన సేవలు అందించాలని, సెక్టార్ అధికారులది జాతర నిర్వహణలో కీలకమైన పాత్ర అని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి సెక్టార్ లో త్రాగునీరు, టాయిలెట్లు తదితర కనీస సౌకర్యాలు వుండేలా, సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది తమ తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం అధికారులకు జాతర విధులకు సంబంధించి ప్రత్యేక గుర్తింపు కార్డ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ ) వేణు గోపాల్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకన్న, జిల్లా వైద్య అధికారి అలేం అప్పయ్య, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, ఇతర సెక్టోరల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# సెంట్రింగ్ బాక్స్ లను చోరీ చేసిన దుండగుల అరెస్ట్

**- 15 రోజుల వ్యవధిలో 7 చోట్ల చోరీ**
**- చోరీకి పాల్పడిన వారిలో ముగ్గురు మైనర్లు**
**- మీడియా సమావేశంలో డీఎస్పీ కె.శివరాం రెడ్డి వెల్లడి**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16(తీన్మార్ న్యూస్): గత 15 రోజులుగా పలు చోట్ల సెంట్రింగ్ బాక్సుల చోరీకి పాల్పడిన దుండగులను శుక్రవారం చిట్యాల పోలీసులు పట్టుకున్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లగొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి, నార్కట్ పల్లి సిఐ నాగరాజు తో కలిసి మాట్లాడుతూ చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నూతనంగా ఇంటిని నిర్మిస్తున్న చింతపల్లి నరసింహ తన ఇంటి వద్ద స్లాబ్ వేయడం కోసం ఉంచిన 150 సెంట్రింగ్ బాక్సు లను ఈనెల 15 గురువారం తెల్లవారుజామున కొందరు అగంతకులు అశోక్ లేలాండ్ వాహనంలో సెంట్రింగ్ మెటీరియల్ను తీసుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పక్కనే ఉన్న ఇంటి యజమాని నరసింహ చూసి కేకలు వేయడంతో అగంతకులు సెంట్రింగ్ బాక్సులతో వాహనంలో పారిపోయారు. దీంతో సెంట్రింగ్ బాక్సులకు సంబంధించిన వ్యక్తి మెట్టు కృష్ణయ్య తనకు సంబంధించిన 150



సెంట్రింగ్ బాక్సులు చోరీకి గురయ్యాయని తెలుపుతూ స్థానిక చిట్యాల పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం తెల్లవారుజామున చిట్యాల ఎస్ఐ సైదా బాబు ఆధ్వర్యంలో జాతీయ రహదారి 65 పైన చెక్పోస్ట్ విధులు నిర్వర్తిస్తుండగా నార్కట్పల్లి నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం లో అక్కడికి వచ్చిన దుండగులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం వారిని విచారించగా గత 15 రోజుల నుండి వివిధ ప్రాంతాలలో సెంట్రింగ్ బాక్సులకు సంబంధించిన పలు చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. అందులో జనవరి 26న మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెం లో 150



**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ**

సెంట్రింగ్ బాక్సులు, జనవరి 29న మోత్కూరు మండలంలోని అనాజిపురం గ్రామ శివారులో 17 పెద్ద సెంట్రింగ్ బాక్సులు, జనవరి 31న మోత్కూరు పట్టణ కేంద్రంలో 220 సెంట్రింగ్ బాక్సులు, ఫిబ్రవరి 9న చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో 150 సెంట్రింగ్ బాక్సులు, ఫిబ్రవరి 11న రామన్నపేట లోని 180 సెంట్రింగ్ బాక్సులను చోరీ చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. మొత్తం ఈ చోరిలో తొమ్మిది మంది గ్రూపుగా ఏర్పడి చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ తొమ్మిది మందిలో ముగ్గురు మైనర్లు ఉండడం విశేషం. వీరి వద్దనుండి రెండు లక్షల విలువగల 120 సెంట్రింగ్ బాక్సులు, నాలుగు లక్షల నగదు, అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి దుండగులను పట్టుబడి చేసిన ఎస్ఐ డి.సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ బి.సత్యనారాయణ, ఎస్.కె అహ్మద్, కానిస్టేబుల్ కే.నాగరాజు, ఎండి కలీం, ఎస్.సాయికుమార్, ఏ లింగయ్య, ఆర్.చిన్న బాబు, వరలక్ష్మి, హోంగార్డు సందీప్, శ్రీనులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వీరికి త్వరలోనే రివార్డు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.



# లైనింగు పనుల్లో నాణ్యతడొల్ల

మల్యాల :తాటిపల్లి శివారులోని వరద కాలువ, ఎస్సారెస్పీ లింకు కాలువ లైనింగు పగుళ్లుబారిన దృశ్యంన్యూస్‌టుడే, మల్యాల: మల్యాల మండలం తాటిపల్లి శివారులోని వరద కాలువ నుంచి ఎస్సారెస్పీ కాలువ వరకు నిర్మించిన లింకు కెనాల్ లైనింగు పనుల్లో నాణ్యత లోపించడంతో పగుళ్లు బారాయి. తాటిపల్లి శివారు సమీపంలోని వరద కాలువ నుంచి ఎస్సారెస్పీ కాలువలోకి నీటిని మళ్లించడానికి అప్పటి భారాస ప్రభుత్వం కోట్లాది రూపాయలతో పనులు చేపట్టింది. లింకు కెనాల్ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత ఏడాది క్రితమే గుత్తేదారు లైనింగు పనులు చేపట్టినప్పటికీ ఆరు నెలల్లోపే పలు చోట్ల పగుళ్లుబారి కూలిపోయింది. దీనిపై తాటిపల్లి గ్రామస్థులు పనుల నాణ్యతపై అప్పట్లో ఆందోళన చేపట్టారు. ఇంజినీరింగు అధికారులు గుత్తేదారు చేత లైనింగు దెబ్బతిన్నచోట మళ్లీ నిర్మించినప్పటికీ పాత కథే పునరావృతమైంది. పనుల్లో రాతిపొడి అధికంగా వినియోగించడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో తాటిపల్లి- ర్యాలపల్లె శివారులో లైనింగు పగిలిపోయి కూలిపోతున్నట్లు స్థానిక నాయకులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ విషయమై మంగళవారం



సాయంత్రం స్థానిక భాజపా నాయకులు కొత్తపెల్లి సంతోష్, కార్యకర్తలు, పలువురు రైతులు.. కూలిపోయిన లైనింగు ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు ఫిర్యాదు చేశారు. నాసిరకంగా నిర్మించిన లైనింగును తొలగించి.. మళ్లీ నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని.. నాసిరకం పనులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికే సమ్మె నోటీసు



నిర్మల్ : మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వేతనాలను పెంచాలని కోరుతూ ఫిబ్రవరి 16వ తేదీన సమ్మె నిర్వహిస్తున్నామని ఆ సంఘం నాయకులు డీఈవో రవీందర్‌రెడ్డికి నోటీసు అందజేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించి, ఐసీడీఎస్ కేంద్రాలకు బడ్జెట్‌ను పెంచాలని సీఐటీయూ జిల్లా నాయకులు పోశెట్టి అన్నారు. నిర్మల్ ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ సమ్మెను 16న నిర్వహిస్తున్నామని, ఇందులో భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శైలజ, తులసి, రాజమణి, అరుణ పాల్గొన్నారు. కార్మికుల డిమాండ్ల సాధన కోసం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి విలాస్ అన్నారు. నిర్మల్‌లో ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, అశోక్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే భరోసా

## బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ కుమార్



నేరడిగొండ : కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు భరోసా ఉండేదని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మ కం పోయిందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పథకాలు తప్పకుండా వస్తాయనే నమ్మకం ఉండేదని తెలిపారు. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతున్నా.. రైతుబంధు, రుణమాఫీ వంటి పథకాలు అమలు కాకపోవడంపై మండిపడ్డారు. సాధ్యమైన హామీలనే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, స్థానిక సర్పం చ్ పెంట వెంకటరమణ, సర్పంచ్‌లు జంగు, జాదవ్ రమేశ్, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఆర్ఐ నాగోరావ్, నాయకులు పాల్గొన్నారు.

# యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మంచిర్యాల : యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు శెట్టి వంశీమోహన్ యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రెండో విడుత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో మొదటి విడుత డీడీలు తీసిన వారికి గొర్రెల యూనిట్లు అందజేయగా, రెండో విడుత డీడీలు తీసిన గొల్లకుర్మలకు వెంటనే గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని కోరారు. గొల్లకుర్మలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు పెండ్లి అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగినరాష్ట్ర ఉపాధ్యక్షుడు గిరివేన సంపత్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి గడ్డం సతీష్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుడి సె శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు వెం కటేశ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, జిల్లా ప్రధా న కార్యదర్శి శ్యాంయాదవ్, మల్లేశ్ యాదవ్, పర్ల రాజన్న యాదవ్, యూత్ అధ్యక్షుడు చీర్ల శశిందర్ యాదవ్ పాల్గొన్నారు

# స్టాఫ్ నర్సులకు ఐడీకార్డులు, పాస్‌ల అందజేత

మంచిర్యాల : మంచిర్యాల జిల్లా నుంచి ఎంపికైన 266 మంది స్టాఫ్ నర్సులకు డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఐడీ కార్డులు, పాస్‌లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బారాయుడు, కార్యాలయ సూపరింటెండెంట్ విశ్వేశ్వర్‌రావు, డెమె వెంకటేశ్వర్లు అందజేశారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఈ నెల హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియం లో నిర్వహించనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందించనున్నారు.



## 'దేవర' ఓవర్సీస్ రైట్స్ ని సొంతం చేసుకున్న ప్రముఖ బ్యానర్



కొరటాల శివ డైరెక్షన్ లో టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఒక చిత్రాన్ని ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే. ఈ పాన్-ఇండియన్ చిత్రానికి 'దేవర' అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు. ఈ చిత్రం ఏప్రిల్ 5, 2024న విడుదల కానుంది. లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ సినిమా ఓవర్సీస్ రైట్స్ ని హంసిని ఎంటర్‌టైన్‌మెంట్ సొంతం చేసుకున్నట్లు సమచారం. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జోడిగా నటిస్తుంది. ఈ సినిమాలో సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకి మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. కళ్యాణ్ రామ్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌తో కలిసి యువసుధ ఆర్ట్స్ బ్యానర్ ఎ ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

## రవితేజ - అనుదీప్ కెవి సినిమాలో రుక్మిణీ వసంత్

అనుదీప్ కెవి దర్శకత్వంలో టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్ సినిమాని చేయటానికి సిద్ధం అవుతున్నట్లు సమాచారం. తాజాగా ఇప్పుడు ఈ సినిమాలో రవితేజకి జోడిగా రుక్మిణీ వసంత్ నటించనున్నట్లు సమాచారం.



## ప్రశాంత్ వర్మ తదుపరి సినిమా 'అధీర'

ప్రశాంత్ వర్మ.. ఇప్పుడిది పేరు కాదు ఒక బ్రాండ్. తీసింది నాలుగు సినిమాలు మాత్రమే. కానీ, ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యకమైన గుర్తింపును తెచ్చుకున్నాడు ఈ దర్శకుడు. ఇటీవల ఈ దర్శకుడి నుండి వచ్చిన మూవీ 'హనుమాన్'. సూపర్ హీరో కాన్సెప్ట్ తో హనుమంతుని బ్యాక్ డాప్ లో వచ్చిన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల వర్షం కురిపిస్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే ఏకంగా రూ. 250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఇప్పటికే సూపర్ కలెక్షన్స్ రాబడుతూ దూసుకుపోతోంది. దీంతో ప్రశాంత్ వర్మ నుండి వస్తున్న తదుపరి సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. అంతేకాదు.. 'హనుమాన్' తరువాత ప్రశాంత్ ఎలాంటి సినిమా చేస్తున్నాడు? మళ్ళీ సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే వస్తున్నాడా? అలా అయితే ఈసారి వస్తున్న సూపర్ హీరో ఎవరు? ఆ సినిమాలో హీరోగా ఎవరు చేస్తున్నారు? అంటూ తెగ సర్చింగ్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు.. ప్రశాంత్ వర్మ తరువాత సినిమాను కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే తీయబోతున్నారట. ఆల్రెడీ ఈ సినిమాకు సంబందించిన అధికారిక ప్రకటన చాలా రోజుల క్రితమే వచ్చింది. ఇంట్రో వీడియో కూడా రిలీజ్ అయ్యింది. ఆ సినిమానే 'అధీర'. ఈ సినిమాతో ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య కొడుకు కళ్యాణ్ దాసరి హీరోగా పరిచయం అవుతున్నారు. 'అధీర' సినిమా



కోసం లైట్‌ను సూపర్ హీరో పవర్ గా తీసుకోనున్నారు ప్రశాంత్ వర్మ. తనకున్న లైటింగ్ పవర్ తో ఆ సూపర్ హీరో ఏం చేశాడు అనేది 'అధీర' కథ. ఈ సినిమాకు సంబంధించ ఇప్పటికే షూటింగ్ మెదలైందని ప్రశాంత్ వర్మ చెప్పారు. ఇక 'అధీర'కి సంబంధించిన ఇంట్రో వీడియో చూశాక.. ఈ సినిమా కూడా 'హనుమాన్' రేంజ్ లో ఆడియన్స్ ను మెస్మరైజ్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమా 2024 ఇయర్ ఎండింగ్ లో వచ్చే అవకాశం ఉంది. మరి మాములు బ్జడెట్ తోనే 'హనుమాన్' లాంటి గొప్ప సినిమా తీసిన ప్రశాంత్.. ఇప్పుడు ఏ రేంజ్ సినిమా తీస్తాడో అని ఆడియన్స్ వెయిట్ చేస్తున్నారు.

## 'రాజాసాబ్' రిలీజ్.. మారుతి ఏమన్నారంటే..?



ప్రభాస్- మారుతి కాంబోలో సిద్ధమవుతోన్న చిత్రం 'రాజా సాబ్' రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. తాజాగా 'ట్రూ లవర్' టీజర్ ఈవెంట్‌లో పాల్గొన్న మారుతి 'రాజాసాబ్' విడుదలపై స్పందించారు. "మన చేతుల్లో ఏం లేదు. సమయం వచ్చినప్పుడు అదే రిలీజ్ అవుతుంది. దీనికంటే ముందు ప్రభాస్ నటిస్తున్న పెద్ద సినిమా విడుదల కానుంది. అది విడుదలయ్యాకే దీనికి సంబంధించిన అప్‌డేట్‌లు, రిలీజ్‌డేట్ విశేషాలు తెలియజేస్తా. తప్పకుండా అందరికీ నచ్చే డేట్‌లోనే ఇది విడుదలవుతుంది" అన్నారు. మారుతి – ప్రభాస్ కాంబోలో వస్తోన్న తొలి చిత్రమిది. సంక్రాంతి కానుకగా చిత్రబృందం ఈ మూవీ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ దీనిని నిర్మిస్తున్నారు. నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, మాళవిక మోహన్ కథానాయికలుగా నటిస్తున్నారు. 'సలార్'తో విజయాన్ని అందుకున్న ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. ఫిక్షనల్ కథతో భారీ స్థాయిలో దీనిని తీర్చిదిద్దుతున్నారు. నాగ్ అశ్విన్ దర్శకుడు. వేసవి కానుకగా ఇది విడుదల కానుంది.ఖ

## పాతికేళ్ల తర్వాత ఆ జోడీ మళ్లీ?



సినిమా కమర్షియల్‌గా అనుకున్నంతగా ఆడి ఉండకపోవచ్చు. కానీ 'ప్రియురాలు పిలిచింది' సినిమా ఒక వర్గం ప్రేక్షకులకు ఒక మరపురాని జ్ఞాపకం. అందమైన ఆర్టిస్టులు.. దానికి తోడు అద్భుతమైన పెర్ఫామెన్స్.. క్లాసిక్ సాంగ్స్.. హృద్యమైన సన్నివేశాలతో ఆ సినిమా అప్పటి యువ ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసింది. అందులో ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్న జోడీ అజిత్-టబులదే. వీరి మధ్య వచ్చే సన్నివేశాలు, పాటలు ఇప్పుడు చూసినా మంచి ఫీల్ కలుగుతుంది. ముఖ్యంగా 'లేదని చెప్ప నిమిషము చాలు' పాట అయితే ఎవర్ గ్రీన్. ఆ సినిమాతో అంతగా అలరించిన ఈ జోడీ మళ్లీ ఎప్పుడూ కలిసి సినిమా చేయలేదు. ఐతే పాతికేళ్ల తర్వాత ఈ జంటను తెరపై చూడబోతున్నామన్నది కోలీవుడ్ తాజా సమాచారం. యువ దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్ ఈ కాంబినేషన్లో సినిమా చేయబోతున్నాడు. అజిత్‌కు వీరాభిమాని అయిన ఆధిక్.. గత ఏడాది విశాల్‌తో 'మార్క్ ఆంటోనీ' అనే సూపర్ హిట్ ఇచ్చాడు. ఆ చిత్రం తమిళంలో ఘనవిజయం సాధించింది. 'మార్క్ ఆంటోనీ' సక్సెస్ తన అభిమాన హీరోతో సినిమా చేసే అవకాశం కల్పించింది. అజిత్‌కు కథ చెప్పడం.. సినిమాకు ఓకే చెప్పడం ఆల్రెడీ జరిగిపోయాయి. కొన్నేళ్లుగా అజిత్ నడి వయస్కుడి పాత్రలే చేస్తున్నాడు. అందుకే తగ్గట్టే హీరోయిన్లనూ ఎంచుకుంటున్నాడు. ఆయన చివరి సినిమా 'తునివు'లో కూడా మలయాళ సీనియర్ హీరోయిన్ మంజు వారియర్ కథానాయికగా చేసింది. ప్రస్తుతం అజిత్ నటిస్తున్న 'విడా ముయర్చి'లో కూడా త్రిష హీరోయిన్. దీని తర్వాత ఆధిక్ దర్శకత్వంలో చేసే సినిమాలో టబుతో జోడీ కట్టబోతున్నాడట అజిత్. ఈ చిత్రంలో అరవింద్ స్వామి విలన్ పాత్ర చేయనుండగా.. ఎస్.జె.సూర్య ఒక ప్రత్యేక పాత్రలో కనిపించనున్నాడు. త్వరలోనే ఈ సినిమా గురించి అనౌన్స్‌మెంట్ రాబోతోంది.

## తరచూ పెసలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మీకు తెలుసా?

వంటింట్లో మనకు అందుబాటులో ఉండే ఆహార పదార్థాలలో పెసలు కూడా ఒకటి. ఈ పెసలను పచ్చిగా లేదంటే కాల్చుకొని తింటూ ఉంటారు. ముఖ్యంగా వీటిని కాస్త ఎండబెట్టుకుని వేయించుకుని తింటే ఎంతో రుచిగా ఉంటాయి. పెసలు తరచూ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరతాయి. ముఖ్యంగా పెసలను నీటిలో నానబెట్టి తరువాత వాటిని మొలకెత్తించి తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. చాలామంది మొలకెత్తిన పెసలను ఇంకా ఇష్టంగా తింటూ ఉంటారు. పెసలు ఇంట్లో దొరకని వారు బయట ఐదు రూపాయల లో దొరికే మొలకెత్తిన పెసలని తీసుకొని తింటూ ఉంటారు. మీకు తెలుసా మొలకెత్తిన పెసలు తీసుకోవడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. మరి రోజూ ఒక కప్పు మొలకెత్తిన పెసలను తినడం వల్ల మనకు ఎలాంటి ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.. మొలకెత్తిన పెసలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ ములగెత్తిన పెసలు డయాబెటిస్ పేషెంట్లకు ఎంతో బాగా ఉపయోగపడతాయి. మొలకెత్తిన పెసలను తినడం వల్ల తింటే ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గి షుగర్ లెవల్స్ కంట్రోల్లో ఉంటాయి. మొలకెత్తిన పెసలలో



ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం ఉండవు. మొలకెత్తిన పెసలను తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడేవారు రోజూ మొలకెత్తిన పెసలు తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ ను అదుపులో ఉంచవచ్చు. పెసలలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి శక్తిని అందించడంతోపాటు బరువు తగ్గించడానికి దోహదపడుతుంది. అధిక బరువు తగ్గాలనుకునేవారు మొలకెత్తిన పెసలను రోజూ తినాలి.

## చెరకు జ్యూస్.. ఆరోగ్యానికి యమ బూస్ట్

చెరకుతో ఆరోగ్యనాకి కావల్సిన కొన్ని ప్రయోజనాలు పొందవచ్చు. ఈ చెరకు రసంలో ఆరోగ్యానికి ఉపయోగపడే మినిరల్స్, విటమిన్స్, మరియు యాంటీఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. చెరకు రసం పిల్లలు, పెద్దల నోరూరించే చెరకు జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. చెరకు రసంలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. తక్షణ శక్తినందించడం దీని ప్రత్యేకత. కొద్దిగా నిమ్మరసం, ఉప్పు మేళవించి చేసే చెరకు రసంలో పోషకాలు కూడా అధికంగానే ఉన్నాయి. శీతల పానీయాలు, కోలాలతో పోలిస్తే ఇది నెమ్మదిగా రక్తంలోకి చేరుతుంది. శరీరంలో నీటిస్థాయి పడిపోకుండా జాగ్రత్తపడుతుంది. మూత్ర సంబంధిత ఇబ్బందులతో బాధపడే వారికి చెరకు రసం చక్కని పరిష్కారం. అంతే కాకుండా కొన్ని ప్రత్యేకమైన జబ్బులను ఇది నివారిస్తుంది. అవేంటో చూద్దాం సుగర్ కేన్ జ్యూస్(చెరకు రసం) కామెర్లను సహజంగా నయం చేసే ఒక ఔషధం. రక్తంలోని బిల్లిరుబిన్ కారణంగా కామెర్లు ఏర్పడి చర్మం పొరలుగా పసుపు రంగులోకి మారుతాయి. ఇది కాలేయ పనితీరు సరిగా లేకపోవడం మరియు పిత్తాశయ వాహికలు మూసుకుపోవడం వల్ల కామెర్లకు కారణం అవుతుంది. కాబట్టి దీని నుండి బయట పడటానికి



ఒక గ్లాసు చెరకు రసంకి కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలిపి ప్రతి రోజూ తీసుకోవాలి. చెరకు రసంతో ఇది చాలా ప్రభావవంతమైన ఆరోగ్య ప్రయోజనం. డీహైడ్రేషన్ వల్ల మూత్రపిండంలో రాళ్ళు ఏర్పడుతాయి. కాబట్టి ఎక్కువగా తాగడం వల్ల కిడ్నీలో రాళ్ళు విచ్చినం చేయడానికి సహాయం చేస్తుంది. ఎక్కువ ద్రవాలను మరియు చెరకు రసాన్ని తాగడం వల్ల మూత్రపిండంలో రాళ్ళు విచ్చిన్నం చేయడానికి, కరిగిపోవడానికి చెరకు రసం ఉపయోగపడుతుంది.

## స్ట్రాబెర్రీస్ లోని పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు



స్ట్రాబెర్రీలు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. స్ట్రా బెర్రీలలో ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటుంది. వీటిలో ఉండే విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండి ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తుంది. వీటిని తింటుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలేమిటో తెలుసుకుందాము. స్ట్రాబెర్రీలు కంటి శుక్లాలు నివారించడంలో, అంధత్వాన్ని దూరం చేయడంలో ఎంతో మేలు చేస్తాయి. స్ట్రాబెర్రీ ఫ్రూట్స్ తీసుకుంటే ఓరల్ క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చని అధ్యయనంలో తేలింది. నలుపు రంగులు బెర్రీ పండ్లను తీసుకుంటే నోటి దుర్వాసనతో పాటు దంత సమస్యలు దూరమౌతాయి. స్ట్రాబెర్రీలు తింటే కీళ్ళనొప్పులు తగ్గుతాయి, ఆర్థరైటీస్ బారిన పడకుండా కాపాడుతుంది. టైప్ 2 డయాబెటిస్, గుండె ఆరోగ్య సమస్యలను నివారించడానికి స్ట్రాబెర్రీ సహాయపడుతుంది. ఈ పండ్లు జ్ఞాపక శక్తిని పెంపొందించడమే కాక మెదడు చురుగ్గా ఉండటంలో సహకరిస్తాయి. పొట్టలో ఏర్పడే అల్సర్‌కు స్ట్రాబెర్రీలు తింటుంటే అడ్డుకోవచ్చని పరిశోధకులు అంటున్నారు.

## నిమ్మకాయ నీళ్లను ఏ సమయంలో తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో మీకు తెలుసా?



నిమ్మకాయ నీరు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఎండాకాలం వచ్చింది అంటే చాలు చాలామంది ఎక్కువగా ఈ నిమ్మకాయ నీటిని తాగుతూ ఉంటారు. నీరసంగా ఉన్నా ఒంట్లో శక్తి లేకపోయినా, వాంతులు అవుతున్నా ఇలా చాలా సందర్భాలలో ఈ లెమన్ వాటర్ ని తాగుతూ ఉంటారు. అలాగే బాడీ డిహైడ్రేషన్ చాలామంది రోజూ ఉదయం పరగడుపున నిమ్మరసం నీళ్లు తాగుతుంటారు. కొందరు మాత్రం రాత్రి పూట నిమ్మకాయ నీళ్లను తాగుతుంటారు. ఎలా తాగినా ఎప్పుడు తాగినా నిమ్మకాయ నీళ్ల వల్ల చాలా లాభాలు ఉంటాయని అనుకుంటూ ఉంటారు. కానీ అలా అనుకుంటే మాత్రం పొరపాటు పడ్డట్టే. కొన్ని కొన్ని సందర్భాలలో తాగడం వల్ల మాత్రమే నిమ్మకాయ నీళ్ళ వల్ల లాభాలు కలుగుతాయట. మరి ఎలాంటి సందర్భాలలో నిమ్మకాయ నీరు తాగాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. నిమ్మకాయ నీళ్లను ఉదయం తాగితే డీహైడ్రేషన్ కు గురి కారు. అలాగే శరీరానికి కావా ల్సిన శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా కూడా ఉంటారు. అలసట కూడా రాదు. నీరసం ఉండదు. శరీరంలో మెటబాలిజం రేటు కూడా పెరుగుతుంది. దీని వల్ల శరీరంలో ఉన్న అనవసర కొవ్వు కరుగుతుంది. దీంతో బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది. మీకు జీర్ణ సమస్యలు ఉన్నా లేదా గ్యాస్, అసిడిటీ లాంటి సమస్యలు ఉన్నా ఉదయం పూట నిమ్మరసం నీళ్లను తాగడం మంచిది. రాత్రి పూట నిమ్మకాయ నీళ్లను తాగితే మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఎందుకంటే రాత్రి పూట నిమ్మకాయ నీళ్లను తాగి పడుకుంటారు. తెల్లారే సరికి మోషన్ ఫ్రీ అవుతుంది. అలాగే పెద్ద పేగు కూడా శుభ్రం అవుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. కడుపులో మంట రాదు. ఎక్కడైనా శరీరం మీద వాపులు వస్తే అవి కూడా తగ్గిపోతాయి.

## హైబీపీ అదుపులో ఉండేందుకు వీటిని దూరంగా పెడితే చాలు..

ప్రస్తుతం ప్రతీ ఐదుగురిలో ఒకరు హై బీపీతో బాధ పడుతున్నారు. ఈ సమస్య పెరిగినప్పుడు తలనొప్పి, శ్వాసతీసు కోవడంలో ఇబ్బంది, గుండె దడ, తికమక పడటంవంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే ఈ సమస్య ఎక్కువైతే మెదడులో రక్తనాళాలు చిట్లిపోయి పక్షవాతం కూడా వచ్చే అవకాశం ఉంది. కళ్లు కూడా దెబ్బతింటాయి. హైపర్ టెన్షన్‌ను అదుపులో పెట్టుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు కొన్ని అలవాట్లతో ఈజీగా అదుపు చేయవచ్చు.

1. భోజనం చేసిన తర్వాత వాకింగ్ చేయడం వల్ల రక్త పీడనం సాధారణ స్థితిలో ఉంటుంది. రోజు 15 నిమిషాల పాటు వ్యాయామాలను చేయటం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది.
2. మీ కుటుంబంలో ఎవ్వరికైనా హైబీపీ ఉంటే మీరు ఉప్పు వంటకాలలో ఉప్పు తగ్గించండి. తీసుకునే ఆహారంలో అవసరమైతే ఒక చిటికెడు ఉప్పును వేసుకోకండి. ఎక్కువ రుచికోసం ఉప్పుకు బదులుగా నిమ్మరసం,



వెల్లుల్లి, మిరియాలు వంటివి తీసుకోవచ్చు.

3. వంటల తయారీలో నూనెలు, కొవ్వు పదార్థాల వాడకాన్ని తగ్గించాలి. మసాలాలు, కారం వాడకాన్ని అదుపులో పెట్టుకోవాలి.
4. నిల్వ పచ్చళ్లు, నిల్వ ఉంచిన ఆహారాలు, బేకరీ ఐటమ్స్, పచ్చళ్లు, అప్పడాలు, క్యాన్డ్ ఫుడ్స్ పూర్తిగా దూరం పెట్టాలి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**